




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

బుధవారం , 19 నవంబర్ 2025

పేజీలు 18


# సత్యసాయి రథోత్సవం

## -పాల్గొన్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**- పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు హాజరు**

శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్: భగవాన్ సత్యసాయిబాబా శత జయంతోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం చేపట్టిన సత్యసాయి రథోత్సవం లక్షలాది భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్ అనగాని సత్య ప్రసాద్, సత్య కుమార్ యాదవ్, సవితమ్మ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, ఈ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సత్య సాయి ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ తదితరులు పాల్గొని రథోత్సవాన్ని దగ్గరుండి వీక్షించారు. 30 అడుగుల ఎత్తుతో కూడిన వెండి రథం పెద్ద వెంకమరాజు కళ్యాణమంటపము నుంచి ప్రారంభమై గోపురం వద్ద వరకు సాగింది. అక్కడ ప్రత్యేకంగా తయారుచేసిన సత్యసాయి విగ్రహాన్ని రథంపై ప్రతిష్టించి అనంతరం వ్రతాన్ని తిరిగి యధాస్థితిలోకి తీసుకొచ్చారు. ఈ ఊరోగింపు






సందర్భంగా వివిధ జిల్లాలు రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. ఈ నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.
















## గ్రామాల్లో పరిశుభ్రతపై జాగ్రత్త వహించాలి



బొమ్మనహాళ్ మేజర్ న్యూస్: బొమ్మనహాళ్ మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ భవనంలో సర్పంచ్లకు ,ఉపసర్పంచ్ లకు, కార్యదర్శులకు శుభ్రమైన పచ్చదనం, పరిశ్రమ ప్రాంతాలు పై శిక్షణతరగతులు నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి శిక్షణ తరగతులు ప్రారంభించారు. బొమ్మల హాల్ ఎంపీడీవో విజయ భాస్కర్ మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి వ్యక్తిగత శుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఉప సర్పంచులు ,కార్య దర్శులు పాల్గొన్నారు.

## విద్యార్థిని, విద్యార్థులకు ఆటల పోటీలు

### శాఖ గ్రంథాలయం కొనకొండ్లలో జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : క్రీడలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు ఒత్తిడిని నియంత్రిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రంథాలయ అధికారి తలారి వన్నూరుస్వామి తెలిపారు. మండల పరిధిలోని శాఖ గ్రంధాలయం కొనకొండ్లలో గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్రతి రోజు గ్రంథాలయాలకు హాజరై అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలు, వార్తాపత్రికలు చదివి అందులో విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్నీటి వీడ్కోలు నడుమ డాక్టర్‌కు అంత్యక్రియలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కార్తీక్ రెడ్డి ఆదివారం పంపునూరు సమీపంలో కాలువలో గల్లంతయి సోమవారం మృతి చెందిన సంఘటన తెలిసిందే. అతని అంత్యక్రియలు సొంత గ్రామమైన దుద్దకుంట గ్రామంలో మంగళవారం నిర్వహించారు. బెలుగుప్ప తహసిల్దార్ అనిల్ కుమార్, ఎంపీపీ పెద్దన్న, సర్పంచ్ రత్నమ్మ నాయకులు తిమ్మప్ప, సునీల్, అధికారులు, డాక్టర్ కార్తీక్ రెడ్డి పార్థివదేహంపై పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను మరియు భార్య శ్రావణ లక్ష్మిని పరామర్శించారు. గ్రామంలో కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొని కన్నీటన వీడ్కోలు నడుమ డాక్టర్ అంత్యక్రియలు నిర్వహించారు.

## పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణా తరగతులు

### ఎంపీడీవో విజయ్ సింహరెడ్డి



కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో 18, 19 మరియు 21 తేదిలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఈ మొదటి రోజు సర్పంచులకు, ఉపసర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. సదరు కార్యక్రమంలో అన్ని గ్రామాల యందు పరిశుభ్రత మరియు పచ్చదనం కార్యక్రమంపై అందరూ శ్రద్ధ పెట్టి గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూడాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి విజయ సింహా రెడ్డి, జిల్లా డి పి ఆర్ సి నుండి రిసోర్స్ పర్సన్ అఫ్జల్ భాషా మరియు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మత్తు రహిత భారతదేశ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

### - జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి జి.అర్చన



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మత్తు రహిత భారతదేశ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడి జి.అర్చన పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ అభియాన్ ఐదు సంవత్సరాల వేడుకలో భాగంగా నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో కామర్స్ ఆడిటోరియం హాలులో మాదక ద్రవ్యాల అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా విభిన్న ప్రతిభావంతులు సంక్షేమ శాఖ ఏడి జి.అర్చన, డిఎస్పీ శ్రీనివాసులు, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సీఐ శ్రీకాంత్, ఈగల్ డిపార్ట్మెంట్, హనుమంతు, డ్రగ్ డిఆడిక్షన్ సెంటర్ నోడల్ ఆఫీసర్ వరదరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని క్రమశిక్షణ తో ముందుకు వెళ్లాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతూ.. మిమ్మల్ని చదివిస్తున్నారని..పెడదొవ పట్టకుండా.. ఉన్నత చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలనే ఉద్దేశంతో.. ప్రభుత్వాల ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని, డ్రగ్స్ బారినపడి వేల మంది జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు నషా ముక్త్ భారత్ అభియాన్ ఆన్లైన్ చేసి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు, మాట్లాడుతూ గ్రామ, మండల పట్టణ ప్రాంతాలలో మాదకద్రవ్యాలు వినియోగం, అమ్మకం గురించి తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు వినియోగించిన,అమ్మిన,నిల్వ ఉంచిన,రవాణా చేసిన నేరంగా పరిగణించ బడుతుందని పది సంవత్సరాలు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు సూపరింటిండెంట్ అనిల్ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా చట్ట రీత్యా నేరం అంశంపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వమిత్ర ఒనర్‌షిప్ కార్డులతో నివేశ స్థలాలపై సర్వ హక్కులు

### -డిఎల్‌డివో విజయ్‌కుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : స్వమిత్ర పథకం ద్వారా ప్రజల ఇళ్ల నివేశ స్థలాలకు ఒనర్‌షిప్ గుర్తింపు కార్డులు జారీ కోసం మంగళవారం అనంతపురము రూరల్ మండలం కాట్నేకాలువలో గ్రామ సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఎల్‌డివో విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో నివాసముంటున్న ప్రజల ఇళ్లకు..పక్కాగా రికార్డులు, రిజిస్ట్రేషన్ గుర్తింపు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వమిత్ర పథకాన్ని ప్రవేశపెట్టాయని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజలు అవగాహన పెంచుకోవాలని ఓనర్‌షిప్ గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. ఇళ్ల నివేశ స్థలాలకు తొలుత పంచాయతీ అధికారులు కొలతలు నిర్వహించి...ఆ తర్వాత క్యూఆర్ ఆన్‌లైన్‌లో నమోదు చేసి... ఆ తర్వాత (9)2 నోటిసులు అందచేసి..గ్రామ సభలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ గ్రామ సభలల్లో ప్రజల అభ్యంతరాలను తీసుకుని.. ఆ తర్వాత ఇళ్ల నివేశ స్థలాలకు ఒనర్‌షిప్ గుర్తింపు కార్డులను పంపిణి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్డులు పొందడం ద్వారా భవిష్యత్తులో ఆ స్థలంపై సర్వ హక్కులతో పాటు..భవిష్యత్తులో రుణం తీసుకోవడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. ఈ సభలో డిప్యూటి ఎంపీడీవో వెంకటనాయుడు సచివాలయ ఉద్యోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పెన్నహోబిలం దేవస్థానం వేలాలు వాయిదా



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ పెన్నోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి ఆదాయాన్ని సమకూర్చే వనరులకు నిర్వహించిన బహిరంగ వేలంతోపాటు, ఈ టెండర్, షీల్డ్ టెండర్ ను వాయిదా వేసినట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి సిఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. ఈవో తిరుమలరెడ్డి, పర్యవేక్షణ అధికారి వై రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం పెన్నహోబిలం దేవస్థానం ఆవరణంలో పలు ఆదాయ వనరులకు బహిరంగ వేలం నిర్వహించారు. తలనీలాలు పోగుచుకునే హక్కు, పాత్ర సామాన్లు బాడుగకు ఇచ్చే హక్కుకు వేలం నిర్వహించగా, గతంలో కన్నా తక్కువ వేలం పాట పాడగా వేలాలను వాయిదా వేసినట్లు తెలిపారు. ఈ టెండర్, షీల్డ్ టెండర్ నిర్వహణకు టెండర్దారులు ఎవరు ముందుకు రాలేదన్నారు. భూములు కౌలుకు ఇచ్చుటకు వేలం నిర్వహించగా కౌలుదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో భూముల వేలాన్ని వాయిదా వేస్తున్నట్లు దేవాలయ కార్య నిర్వహణ అధికారి సీఎన్ తిరుమలరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్షానిపల్లి విజయభాస్కర్, రేగాటి నాగరాజు, మోపిడి గోవిందు, పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంద్రావతిలో ప్రాపర్టీ కార్డుల పంపిణీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిశీలించి అభ్యంతరాలను సరిదిద్దిన తర్వాతే ప్రాపర్టీ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్ తెలిపారు. మండల పరిధిలోని ఇంద్రావతిలో మంగళవారం స్వామిత్వ గ్రామసభ డిప్యూటీ ఎంపీటీవో సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ సర్పంచ్, తెదేపా నాయకులు ఎర్రగుంట్ల వెంకటేశులతో కలిసి పీపీఎం ధ్రువపత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ నెల 30వరకు స్వామిత్వ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఇందులో పాల్గొని సర్వే వివరాలు సరిచూసుకోవాలని, ఎలాంటి అభ్యంతరాలు ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి వాటిని సరిదిద్దున తరువాతే ప్రాపర్టీ సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రమణ కుమార్, ఆశీర్ బాబు, వీఆర్వో అరుణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పురుగు కాటుకు వృద్ధుడి మృతి



శెట్టూరు, మేజర్ న్యూస్ : శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన కురుబ ఈరన్న (74) అను అతను ఈ నెల 14న ఉదయం సుమారు 11గంటల సమయంలో తన పొలంలోనీ మామిడి చెట్లు నందు గడ్డి పీకుతూ ఉండగా గడ్డిలోని ఏదో గుర్తుతెలియని విష పురుగు కుడిచేతి ఉంగరం వేలుకు కరవగా ఏదో కరచినదని ఎవరికి చెప్పకుండా నిర్లక్ష్యంగా ఉన్నాడు. మరుసటి దినం కుడిచేయి మోచేయి వాపురావడంతో అతడిని తన కుటుంబ సభ్యులు ప్రశ్నించడంతో వారికి పొలం నందు ఏదో గుర్తు తెలియని విషపురుగు కరిచినదని చెప్పడంతో వెంటనే ఈరన్న కొడుకు కురుబ మురిడి చిరంజీవి కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని పోయి అక్కడి నుండి మెరుగైన చికిత్స అనంతరం ప్రభుత్వాసుపత్రికి తీసుకొని పోగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక సోమవారం సాయంత్రం చనిపోయాడని మృతుడి కొడుకు కురుబ మురుడి చిరంజీవి ఫిర్యాదు మేరకు సెట్టూరు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన బసవనపల్లి నూతన శివాలయం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో చివరి కార్తీక సోమవారం సందర్భంగా మహా శివుని ఆలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఈ సందర్భంగా కిరికెర బసవన పల్లి నూతన శివాలయంలో 25వ వార్షిక లక్ష దీప మహోత్సవం కార్యక్రమం ఈ సందర్భంగా శివలింగాలకు పార్వతీ పరమేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం పాలాభిషేకాలతో ప్రత్యేక పూజలను నిర్వహించి కార్తీక దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు శివాలయంలో అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారులు చెక్కభజన ఆటపాటలతో అలరించారు. భక్తులు వేలాదిగా తరలి వచ్చి శంభో శివ శంభో శంకర ఓం నమశ్శివాయ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయిలు అరెస్ట్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఈ నెల 13వ తేదీ జరిగిన శాంతి హత్య కేసుకు సంబంధించి ముగ్గురు మీద కేసు నమోదు చేయడం జరిగిందని, ఈ కేసుకు సంబంధించి ఇదివరకే ఏ వన్ ముద్దాయి ఆంజనేయులు అరెస్ట్ చేశామని, ఏ2 బోయ తిప్పేస్వామి, ఏ3 జయసింహలను గుండ్లపల్లి బైపాస్ లో సోమవారం అరెస్ట్ చేయడం జరిగిందని, ఏ2, ఏ3 ముద్దాయిలను కోర్టులో హాజరు పరుస్తామని రూరల్ సిఐ మహానంది తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఎస్సై మహేష్ పోలీసులు పాల్గొన్నారు.

# నేడు రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ నిధులు జమ

### ఉరవకొండ నియోజకవర్గంలో 47,680మంది రైతులకు రూ.32.83ఓట్లు మంజూరు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం కింద ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 47,680మంది రైతులకు రూ.32.83కోట్లు మంజూరు చేసినట్లు ఏడిఏ ఎస్. సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఈ నెల 19వ తేదీ (నేడు) రైతుల ఖాతాలకు నేరుగా నగదు జమ చేయనున్నట్లు చెప్పారు. ఉరవకొండ మండలంలోని 8818మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.4.41కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.1.67కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. విడపనకల్ మండలంలోని 10,568 మంజు రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.5.28కోట్లు, పీఎం కిసాన్ పథకం రూ.1.95 కోట్లు, వజ్రకరూర్ మండలంలోని 10,789మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.5.39కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద 2.08 కోట్లు, బెలుగుప్ప మండలంలోని 8051 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద 4.73 కోట్లు పీఎం కిసాన్ పథకం కింద రూ.1.58 కోట్లు, కూడేరు మండలంలోని 9454 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.4.03 కోట్లు, పీఎం కిసాన్ పథకం కింద రూ.1.71 కోట్లు చొప్పున మంజూరైనట్లు తెలిపారు. నేడు అన్ని రైతు సేవ కేంద్రాల్లో ప్రత్యక్ష ప్రసారం : అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద రెండవ విడత నిధుల విడుదల కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు ఏ డి ఏ ఎస్ సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు తెలిపారు. నిధుల విడుదల ప్రత్యక్ష ప్రసారాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శనలో ఉంచుతున్నట్లు తెలిపారు. పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం సమావేశ భవనంలో వీక్షణ సమావేశం ఏర్పాటు చేసినట్లు, రైతులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఏ డి ఏ ఎస్. సత్యనారాయణ, ఏవో రామకృష్ణుడు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయిన భార్య

### -ఒంటరిగా మిగిలిపోవడంతో.పోషణ కోసం అవస్థలు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోవడంతో భార్య ఒంటరిగా.. ఆనాధగా మిగిలిపోయి.. భవిష్యత్ అంధకారంలో పడింది. అనంతపురము రూరల్ మండలం పాపంపేట పంచాయతీకి చెందిన మేకల మల్లికార్జునగౌడ్ (41)కు స్థానికంగా పంచారు షాపు నిర్వహించేవాడు.రెండేళ్ల క్రితమే వివాహమైంది. గత శనివారం రాత్రి 7 గంటల సమయంలో మల్లికార్జునగౌడ్ ద్విచక్ర వాహనంపై శింగనమల నియోజకవర్గం బండమీదపల్లికు వెళుతుండగా... ఆ గ్రామ క్రాస్ వద్దకు రాగానే వాహనంకు కుక్క అడ్డు రావడంతో తప్పించబోయే అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలో పడిపోయాడు. వెంటనే అతన్ని అంబులెన్స్ లో అనంతపురం సర్వజన ఆస్పత్రికి తీసుకువచ్చారు. మల్లికార్జునకు ఎడమ కాలు విరగడం, తలకు గాయాలవ్వడంతో శనివారం రాత్రి నుంచి చికిత్స అందించారు. తలకు బలమైన గాయాలు కావడంతో రక్తం గడ్డలు స్పృహ కోల్పోయి సోమవారం రోజు రాత్రి 11:30 నిమిషాల ప్రాంతంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. భర్త మృతితో భార్య కన్నీరుమున్నీరుగా విలపించింది. ఇంటి పెద్దదిక్కు,జీవితాంతం తోడుగా నిలవాల్సిన భర్త లేకపోవడంతో తనకు దిక్కు ఎవరని, జీవనం ఎలా సాగించాలని. అవేదన వ్యక్తం చేస్తుంది. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పలువరు స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## బాపూజీ నగర్ లో పార్వతీ పరమేశ్వరులకు ప్రత్యేక పూజలు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురంలో చివరి కార్తీక సోమవారం సందర్భంగా పట్టణంలోని బాపూజీ నగర్ పెద్దల సమక్షంలో ఏర్పాటు చేసిన నాగుల కట్ట దగ్గర పార్వతీ పరమేశ్వర స్వామి వారికి శివలింగమునకు మహా రుద్రాభిషేకం ప్రత్యేక పూజలను నిర్వహించి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నప్రసాదాలు వితరణ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వచ్చి పార్వతి పరమేశ్వర స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో సుమో శీన, పకీరప్ప, మోహన్ బాబు, ఆంజనేయులు నాగరాజ్, వెంకటేష్, చిరంజీవికుమార్, రవికుమార్,నరేంద్ర(నాని) పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రత పై శిక్షణ తరగతులు

### ఎంపీడీవో విజయ్ సింహారెడ్డి




కనేకల్లు, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో 18, 19 మరియు 21 తేదిలలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో చంద్రమౌళి అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విజయసింహారెడ్డి మాట్లాడుతూ ఈ మొదటి రోజు సర్పంచులకు, ఉపసర్పంచులకు మరియు పంచాయతీ కార్యదర్శులకు పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. సదరు కార్యక్రమంలో అన్ని గ్రామాల యందు పరిశుభ్రత మరియు పచ్చదనం కార్యక్రమంపై అందరూ శ్రద్ధ పెట్టి గ్రామాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండేటట్లు చూడాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వి విజయ సింహా రెడ్డి, జిల్లా డి పి ఆర్ సి నుండి రిసోర్స్ పర్సన్ అఫ్జల్ భాషా మరియు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వైభవంగా కార్తీదీపోత్సవం



రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్: రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామం శ్రీ విప్ర మ లై లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం లో మంగళవారం కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు కార్తీక మాసం స్వాతి నక్షత్రం సందర్భంగా ఆలయంలో దీపోత్సవం నిర్వహించడం ఆనవాయితీ ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవద్యక్షులు రామామూర్తి స్వామి ఆధ్వర్యములో అర్చకులు శ్రీ స్వామి వారికి సుప్రభాతసేవ పంచామృభిషేకం పుష్పలంకరణ నైవేద్యపూజలు నిర్వహించారు అనంతరం సాయంకాలం ఆలయ ప్రాణంగంలో మహిళలు భక్తులు సామూహిక దీపారాధాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ప్రాణంగంలో జ్వాలా తోరణం వెలగించి స్వామి వారికి అర్పించారు మహ మంగళ హారతి తీర్థ ప్రసాదవినియోగం గావించారు భక్తు లకు అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు బి ఎన్ తిప్పేస్వామి ఉపాధక్షులు ధర్మన్న కోశాధికారులు సత్యనారాయణ జి ఎన్ నరసింహులు కార్యదర్శి గురురాఘవేంద్ర.అకౌంటెడ్ వెంకటేశులు కమలాక్షు డు సభ్యులు గురునాటరెడ్డి రామిరెడ్డి వేంకటరెడ్డి ఆనందరెడ్డి పాల్గొన్నారు.

## మందు నీళ్లు తాగి 21మేకలు మృతి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వీరాంజనేయ కొట్టాల గజ్జక్క గారి సంజీవులకు చెందిన మేకలు డ్రిప్పుకు వాడే యూరియా నీళ్లు తాగి 40 మేకలు, ఒక పొట్టేలు అస్వస్థత గురి కావడంతో 20మేకలు, ఒక పొట్టేలు మృతిచెందగా, మిగిలిన 20 మేకలను పశు వైద్య సిబ్బంది ఎర్రి స్వామి వైద్యం అందించి కాపాడడం జరిగింది. దాదాపు 3లక్షల వరకు నష్టం వాటిల్లిందని, అధికారులు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని మేకల కాపరి సంజీవులు అధికారులను వేడుకున్నారు.

## శ్రీ మంజునాథ స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాలలో ప్రత్యేక పూజలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల స్థానిక శ్రీ మంజునాథ స్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాల్లో కార్తీక మాసం, మాస శివరాత్రి సందర్భంగా స్వామివారికి పంచామృత అభిషేకాలు, విశిష్ట పూజా కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. మరియు కుమ్మరి రేవతి, మారయ్య దంపతులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అభిషేకాలు, ఆకుల పూజ,ప్రత్యేక పూజలు, శ్రీమతి శ్యామల భాయ్ (హైదరాబాద్) కుమార్తె పూజిత బర్తే సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# పంచాయతీలను వందశాతం క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలి

### -డిడివో నాగశివలీల



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : క్రమం తప్పకుండా ఇంటింటి చెత్త సేకరణ, పారిశుద్య పనులు, మొక్కల పెంపకం చేపట్టి... గ్రామ పంచాయతీలను క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దడానికి ప్రతి పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లు ప్రత్యేక చొరవ చూపాలని డిడివో నాగశివలీల సూచించారు. మంగళవారం అనంతపురము మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో క్లీన్ అండ్ గ్రీన్‌పై రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్ లకు మొదటి రోజు శిక్షణా తరగతులు డిప్యూడి ఎంపీడీవో వెంకటనాయుడు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణా తరగతులకు ముఖ్య అతిథులుగా డిడివో నాగశివలీల, ఎంపిపి వరలక్ష్మి, ఈటిసి రాష్ట్ర అబ్జర్వర్ జెకె రెడ్డిలు హాజరయ్యారు. డిడివో నాగశివలీల మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి, పరిశుభ్రత కోసం ప్రభుత్వం నిర్దేంచిన విధులల్లో నిర్లక్ష్యం వహించవద్దని, సర్వేలు ఎప్పుటికప్పుడు పూర్తి చేసి... యాప్‌లో పొందుపరచాలని సూచించారు. మండలంలో ఒక పంచాయతీని మోడల్‌గా ఎంపిక చేసుకుని.. ఆ పంచాయతీపై ప్రత్యేక దృష్టి సారించి.. ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేసి.. వందశాతం ఫలితాలు సాధించి... ఆదర్శంగా నిలపాలని సూచించారు. రాష్ట్ర అబ్జర్వర్ కెజె రెడ్డి మాట్లాడుతూ పారిశుద్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, మొక్కల పెంపకంపై మంచి పలితాలు రావడానికి అనుసరించాల్సిన అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, పాల్గొన్నారు.

## సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడం పై శిక్షణ కార్యక్రమం



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధించడం భాగంగా థీమ్ నంబర్ 5 గురించి శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణ నాయక్, ఈఓఆర్డి గోపాల్ పాల్గొనగా ట్రైనర్ డి సత్య సింహ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు ఉప సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం కింద గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే బుధవారం మహిళా సంఘాలు, వివో లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని, అలాగే శుక్రవారం క్లాప్ మిత్రులు, షెడ్ మిత్రులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శిలు, సర్పంచులు, ఉప సర్పంచ్లు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం శిక్షణ తరగతులు

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని సమావేశపు



భవనం నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం చేపట్టవలసిన ప్రణాళిక అంశం పట్ల ఎంపీడీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, పంచాయతీ సర్పంచులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుఆర్డి లీలావతి భాయ్, ఏం తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ అంగన్వాడి సెంటర్ తనిఖీ చేసిన సూపర్వైజర్ పద్మజ



కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలోని నాలుగవ సెంటర్ నందు సూపర్వైజర్ పద్మజ తనిఖీ చేసి పుట్టినప్పుడు నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు బరువులు ఎత్తు చూడడమైనది. బరువు తక్కువ ఉన్న పిల్లలు హైట్ తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. పిల్లలను డాక్టర్ వద్దకు తీసుకెళ్లి డాక్టర్ చెప్పిన సలహాలు పాటించాలని సూపర్వైజర్ పద్మజ తల్లిదండ్రులకు తెలిపారు. ఆహారం పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే పరిశుభ్రత గురించి తెలియజేశారు. ప్రీస్కూల్ కార్యక్రమాలు జరుపుకోవాలని అంగన్వాడి కార్యకర్తకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, అంగన్వాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వరుని సన్నిధిలో జేసీ బ్రదర్స్, మెగా కంపెనీ ఎండి



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి మండలంలో మెగా కంపెనీ ఎండి పీవీ కృష్ణారెడ్డి, అనంతపురం జిల్లా టిడిపి నాయకులుజేసీ పవన్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మంగళవారం పర్యటించారు. కార్తీక ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలిసిన శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం దేవాలయంలో శివపార్వతుల ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలో జరుగుతున్న ఎన్. హెచ్ 544డి హైవే పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల 'సొంతింటి' కలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం



తాడిపత్రి, మేజర్ న్యూస్: ప్రజల 'సొంతింటి' కలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అని ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా నందలపాడు లోని ప్రగతి పాఠశాలలో హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జేసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలోని 32,33,34 వార్డుల్లో లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ తలారి అరుణ, కౌన్సిలర్లు విజయ్ కుమార్, మంగపట్నం లక్ష్మీదేవి, కోట సుశీలమ్మ, బోసి అంజనమ్మ, బోసి రామచంద్ర, మున్సిపల్ కమిషనర్ శివ రామకృష్ణ, హౌసింగ్ AE రాజశేఖర్ రెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.




# మెప్మాలో కిలేడీలు



> పట్టణ పేదరిక నిర్మూలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం మహిళా సంఘాలకు విశేష సేవలందించాలని సంకల్పిస్తే.. నకిలీ సర్టిఫికెట్లతో విధులు నిర్వహిస్తున్న కొందరు మహిళా ఉద్యోగులు ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించడం గ్రహనీయం.

**నకిలీ సర్టిఫికెట్లతో విధులు...**

**తీవ్రమవుతున్న అవినీతి ఆరోపణలు..**

**చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు..**

**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్**

ఉమ్మడి అనంతపురం జిల్లా మెప్మా కార్యాలయం చుట్టూ అవినీతి ఆరోపణలు అల్లుకుంటున్నాయి. ముఖ్యంగా ఈ విభాగం పరిధిలో అనంతపురం, గుంతకల్, ధర్మవరం తదితర ప్రాంతాల్లో దాదాపు పది మంది నుండి 17 మంది వరకు నకిలీ సర్టిఫికెట్లతో కిలేడీలుగా విధుల్లో చేరారు. వాస్తవానికి మెప్మాలో ఉద్యోగిగా చేరాలంటే స్వయం సహాయక సంఘ మహిళా సభ్యురాలై ఉండాలి. అంతేకాకుండా నిరుపేద కుటుంబానికి చెంది, అదే స్లమ్ లేదా పట్టణ వాసి అయి ఉండాలి. 18ఏళ్ల నుంచి 40ఏళ్ల వయస్సు కలిగి చురుగ్గా ఉండాలి. సంఘాలలో మూడు నుంచి ఐదేళ్ల పనిచేసిన అనుభవం ఉండాలి. వీరు సంఘంలోని పేద కుటుంబాల కోసం పనిచేయగలిగి, సభ్యుల ఆర్థికాభివృద్ధికి సమావేశాలు నిర్వహించి శిక్షణ ఇవ్వాల్సి ఉంది. సమర్ధవంతగా ఉంటూ.. ఆదర్శవంతమైన సభ్యురాలిగా ఉంటేనే ఉద్యోగానికి ఎంపిక చేసే అవకాశం ఉంది. ప్రత్యేకించి నిజాయితీ, సహనం, నిబద్ధత, సేవాతత్వం ఉండాలి. కానీ ఇక్కడ ఫేక్ అనుభవ సర్టిఫికెట్లు తో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంతమంది నకిలీ సర్టిఫికెట్లతో విధులు నిర్వర్తిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు. అసలు ఎలాంటి అనుభవం లేకుండా అడ్డదారిలో ఉద్యోగాలు సంపాదించడమే కాకుండా.. అవినీతికి.. మహిళా సంఘాలపై అజమాయిషికి పాల్పడుతున్నారు. దొంగ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు సంపాదించిన వారి పేర్ల జాబితాతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న షాడో వ్యవహారాలను ఆధారాలతో పాఠకుల ముందుకు తీసుకొస్తాం.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రత్యేక చొరవతో దేవాలయం అభివృద్ధికి పరుగులు

**ఆలయ ఈవో, ధర్మకర్త కృషితో కోట్లల్లో విరాళాలు సేకరణ**

**దాతల సహకారంతో కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి**

**గతంలో దేవాలయం ముందే దుకాణాలు ఉండటంతో అనేక ఇబ్బందులు**

**దుకాణదారులను ఎమ్మెల్యే ఒప్పించడంతో తొలగిన అడ్డంకి**

**ఎన్నో ఏళ్లుగా కంటున్నా కళ నెరవేరుతున్న వేళ**

**దేవాలయం రూపు రేఖలు మారుతుండటంతో హర్షం వ్యక్తం చేస్తున్న భక్తులు, గ్రామ ప్రజలు**

# నెట్టికంటుడికి ఎన్నాళ్ళనాళ్లకి వైభవం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఆ స్వామి అంటే కోట్లాదిమందికి భక్తి. ఆ స్వామి నామాన్ని జపిస్తే చాలు గుండె ధైర్యం. భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ఉన్నటువంటి ఆ స్వామికి ఎంతో మహిమ గలదు. అలాంటి స్వామికి కోట్లాదిమంది భక్తులు ఉన్నప్పటికీ అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే ఉండేది. దేవాలయం యొక్క రూపురేఖలు మార్చాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరవ తీసుకోవడం దీనికి తోడు ఆలయ ఈవో, ధర్మకర్తలు కృషి చేయడం. దాతలు సహకరించడంతో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధికి పరుగులు పెడుతుంది.

**దుకాణదారులను ఒప్పించడంతో తొలగిన అడ్డంకి :**

గతంలో దేవాలయం యొక్క ముందు భాగంలోనే అనేక దుకాణాలు ఉండేవి. దాంతో స్వామివారి ఉత్సవ మూర్తులను ఊరేగింపు చేయాలన్నా, శ్రావణమాసము పండుగల ఉత్సవాల అప్పుడు భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఆ దుకాణాలను తొలగించాలని ప్రయత్నం చేసేలోపే అధికారులకి రాజకీయ ఒత్తిళ్లు తేవడంతో అది ఎన్నో ఏళ్లుగా కలగానే మిగిలిపోయింది. దేవాలయం ఎదురుగా దుకాణాలు ఉండకూడదు అని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరూ బాధ్యులని గతంలో అనేకసార్లు చెప్పినా వారు ఒప్పుకోలేదు. కానీ గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దుకాణదారులతో మాట్లాడి మీరు కచ్చితంగా ఒప్పుకోవాలని దేవాలయ అభివృద్ధికి సహకరించాలని అభివృద్ధి జరిగితే ఇంతకు మించిన ఆదాయం మీకు వస్తుందని చెప్పి వారిని ఒప్పించారు. ప్రస్తుతం దుకాణాలను పూర్తిగా తొలగించి నేలమట్టం చేయడంతో విశాలమైన ప్రదేశంగా కనిపిస్తుంది.

**దేవాలయంలో జరిగే అభివృద్ధి పనులు ఇవే :**

దాతల సహకారంతో దేవాలయంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నారు. గత కొన్ని రోజుల కిందటే స్వామివారి రాజగోపురంల శిఖర ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. దాంతోపాటుగా త్వరలో రాతితో గర్భాలయము, విమాన గోపురము, అంతరాలయము, ముఖ మండపం, అనివేటి మండప నిర్మాణము జరుగుతాయి. ప్రతిరోజు నిత్య హోమము, మన్యుశుక్త హోమము, ఆయుష్య హోమము, ధన్వంతరి హోమము చేయుటకు యాగశాల నిర్మాణము. భక్తులకు దేవాలయం తరఫున నాణ్యమైన సరుకులతో అన్నదానము చేయుటకు గాను నూతన అన్న ప్రసాద వితరణశాల ఏర్పాటు. అంతేకాకుండా స్వామివారి దర్శనానికి వచ్చి ఇక్కడే నిద్ర చేసే భక్తుల సౌకర్యార్థం కోసం నూతన వసతి గదుల నిర్మాణం జరగబోతున్నాయి.



**దేవాలయ అభివృద్ధి కోసం ఎంతైనా కృషి చేస్తా**

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

స్వామివారు అంటే ఎంతో మందికి భక్తి. ఆ స్వామి వారి దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేయాలని అనుకున్న. దాంతో ఆలయ ఈవోతో మాట్లాడి చేయాల్సిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నా. దేవాలయం ముందు భాగాన దుకాణాలు అడ్డుగా ఉన్నా యని చెప్పడంతో వారం దరితో మాట్లాడి ఒప్పించి దుకాణాలను తొలగించాము. దాతలు కూడా అనేకమంది విరాళాలు ఇస్తున్నారు. అభివృద్ధి చేయడానికి అధికారులు గ్రామ ప్రజలు భక్తులు అనేకమంది సహకరిస్తున్నారు.



# చంద్రబాబు, నారా లోకేష్‌కు ఘన స్వాగతం



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయిబాబా శతజయంతోత్సవాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ మంగళవారం పుట్టపర్తికి విచ్చేశారు. వీరికి పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ బాబు కు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు మంత్రులు పయ్యావుల కేశవ్ అనగానే సత్యప్రసాద్ , సత్య కుమార్ ,సవిత ,బిజెపి నాయకులు కేంద్ర నెహ్రూ యువకేంద్రం కో ఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ బాబు కు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. బుధవారం శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకల్లో పాల్గొననున్న ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, మంత్రులు పయ్యావుల కేశవ్ ,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ , సవిత, ఇతర మంత్రులు ,ఎమ్మెల్యే లు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి , పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, ఆమిలీనేని సురేంద్రబాబు ,నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ సోమగుట్ల విష్ణువర్ధన్ రెడ్డి ,ఎంపీ లు పార్థసారథి , అంబికా లక్ష్మీనారాయణ ఆర్టీసీ రీజినల్ చైర్మన్





పూల నాగరాజు ,ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకట ప్రసాద్, అమిలినేని సురేంద్రబాబు, కందికుంట వెంకటప్రసాద్,ఎంఎస్ రాజు ,బండారు శ్రావణి ,ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ , ఎస్పి సతీష్ కుమార్ , ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి , ఉమ్మడి జిల్లాల టిడిపి అధ్యక్షులు అంజినప్ప వెంకటశివ యాదవ్ , బిజెపి ,జనసేన ,టీడీపీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఇతర మంత్రులు ,ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు.

# పుట్టపర్తిలో రాష్ట్ర మంత్రులు తిష్ట

- పుట్టపర్తిలో ప్రధాని ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లు పరిశీలన
- పాల్గొన్న పయ్యావుల,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, సవిత ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి/పుట్టపర్తి మేజర్ న్యూస్** ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి నారా లోకేష్ బాబు రాక సందర్భంగా ఏర్పాట్లను ఏపీ రాష్ట్ర ఆర్థిక %ద% ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ ,రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ , రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పరిటాల సునీత,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ,సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం రాక ఏర్పాట్లను పరిశీలించారు. వీఐపీ,వివిఐపి లు రాక సందర్భంగా వసతి, వాహనాల పార్కింగ్,భద్రతా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఐజీ,ఎస్పీ ఇతర అధికారులతో వారు ప్రత్యేకంగా చర్చించారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆహారం, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ ,వైద్యం , రవాణా సౌకర్యం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని మంత్రులు పయ్యావుల కేశవ్,సత్యకుమార్ ,సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.



# చేతికందిన కొడుకు ను కోల్పోవడం బాధాకరం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యుడిగా పార్టీ పటిష్టతకు సేవలందిస్తూ, వారి కుటుంబానికి చేదోడుగా ఉన్న పార్టీ కార్యకర్త రూపేంద్ర అకాల మరణం పార్టీకి, వారి కుటుం బానికి తీరని లోటు అని ధర్మవరం నియో జకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మలక వేముల క్రాస్ కు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బండి రూపేంద్ర ప్రమాదవశాత్తు మృతి చెందడంతో తెలుగు దేశం పార్టీ తరపున ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలను మంగళవారం ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పరిటాల శ్రీరామ్ మృతుని తండ్రి మల్లికార్జున కు అంద జేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆశయాల సాధన కొరకు, పార్టీ పటిష్టతకు, పార్టీ ఆదేశాల మేరకు ప్రజలకు సేవలందిస్తున్న క్రమశిక్షణ గల కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న క్రమశిక్షణ గల సైనికులుగా సేవలంది స్తున్నారని, అటువంటి వారికి ఏదైనా ప్రమాదం సంభవించిన, అకాల మృతి చెందిన వారి కుటుంబానికి అండగా నిలవడానికి సభ్యులందరికీ పార్టీ సభ్యత్వం తో పాటు జీవిత బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించిందన్నారు. మలకవేమలకు చెందిన బండి రూపేంద్ర కుటుంబం పార్టీ కార్యకర్తలుగా, స్థానిక నాయకులు గా పార్టీకి, ప్రజలకు ఎంతో కృషి చేశారన్నారు. విద్యా. వంతుడైన రూపేంద్ర సైతం క్రమశిక్షణ గల కార్యకర్త గా పార్టీకి సేవలందించారని ఉజ్వల భవిష్యత్తు ఉన్న అతను చిన్న వయసు లోనే మృతి చెందడం పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటన్నారు. బాధిత కుటుంబానికి పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రమేష్ బాబు, మండల క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, మాజీ కన్వీనర్ అశ్వర్థరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పరిటాల శ్రీరామ్

## సత్యసాయి సమాధిని దర్శించుకున్న ఐశ్వర్యరాయ్



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ప్రముఖ సినీనటి, అభిషేక్ బచ్చన్ సతీమణి ఐశ్వర్యరాయ్ మంగళవారం సత్యసాయి సమాధిని దర్శించుకున్నారు. ఐశ్వర్యారాయ్ మంగళవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్లో పుట్టపర్తికి చేరుకున్నారు. ఐశ్వర్యరాయ్ కి సత్య సాయి ట్రస్ట్ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రశాంతి నిలయానికి చేరుకున్న ఐశ్వర్యరాయ్ సాయంత్రం సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. ట్రస్ట్ సభ్యులు ఆమెను సాయి సమాధి వద్దకు సాదరంగా ఆహ్వానించి ప్రసాదాలు పంపిణీ చేశారు. ఐశ్వర్యారాయ్ తిరిగి బుధవారం ముంబై వెళ్ళనున్నట్లు ట్రస్ట్ వర్గాలు పేర్కొన్నాయి.

## సచిన్ టెండూల్కర్‌కు ఘన స్వాగతం

**సత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** స్టార్ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కు పుట్టపర్తి విమానాశ్రమంలో ఘన స్వాగతం లభించింది. సత్యసాయి బాబాను అమితంగా ఆరాధించే సచిన్ టెండూల్కర్ శతజయంతోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక హెలికాప్టర్లో పుట్టపర్తి విమానాశ్రయానికి చేరుకున్నారు. సచిన్ టెండుల్కర్ కు స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్, సవితమ్మ, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, తదితరులు సచిన్ కు పుష్పగుచ్ఛనిచ్చి ఘన స్వాగతం పలికారు. సచిన్ టెండూల్కర్ ప్రశాంతి నిలయంలో మంగళవారం రాత్రికి బస చేయనున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాటు సత్యసాయి సమాధిని సందర్శించి పలు కార్యక్రమాలలో పాల్గొననున్నారు.

## తుమ్మల మారెమ్మదేవికి కార్తీకమాసం చివరి మంగళవారం సుందర్బంగా ప్రత్యేక పూజలు

**గుడి బండ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వెలసిన శ్రీ తుమ్మల మారమ్మ దేవికి కార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు వారు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రామాపురంలో శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారికి పూజలు

**అగళి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామాపురం గ్రామ ప్రజలు కార్తీకమాసం చివరి మంగళవారం సందర్భంగా శ్రీ కొల్లాపురి మహాలక్ష్మి అమ్మవారికి వివిధ రకాల పూలతో అలంకరించి భక్తిశ్రద్ధలతో గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి రోజు సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు మరియు గ్రామ ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు మరియు గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.



## పనులను పరిశీలించిన నగర కమిషనర్ బాలస్వామి..

**అనంతపురం కార్పొరేషన్:** నవంబర్ 19 నుండి 25 వరకు జరగనున్న ప్రపంచ వారసత్వ వారోత్సవాల భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు నగరం లోని టవర్ క్లాక్ కూడలి వద్ద గల పురాతన కారాగారము యొక్క చుట్టు ప్రక్కల పిచ్చి మొక్కలు, పారిశుధ్య పనులతో పాటు కారాగార పెయింటింగ్ యొక్క పనులను కమిషనరు బాలస్వామి పర్యవేక్షించి పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ పావని, ఈ ఈ షాకీర్ , డి.ఈ సత్యనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేష్ పాల్గొన్నారు.



# పేదింటి బిడ్డకు
# అరుదైన గౌరవం

**జాతీయ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్‌కు మందల పావని ఎంపిక!**
**ఆర్థిక సాయం కోసం అర్థిస్తున్న పల్లె యువతి:**
**నేపాల్‌కు వెళ్లేందుకు దాతల చేయూత అవసరం**



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** అత్యంత పేదరికం, నిరుపేద తల్లిదండ్రుల నేపథ్యం అడ్డంకులుగా ఉన్నప్పటికీ, తన ప్రతిభతో క్రీడా రంగంలో జాతీయ స్థాయికి ఎదిగిన శ్రీ సత్యసాయి జిల్లా తాడిమర్రి మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన మందల పావనికి అరుదైన గౌరవం దక్కింది. భారతదేశం తరపున నేపాల్‌లో జరగబోయే ప్రతిష్టాత్మక బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ మ్యాచ్‌లకు ఆమె ఎంపికైంది. నేపాల్‌లో టెస్టులు: వచ్చే ఏడాది 2026, జనవరి 1వ తారీఖు నుండి 5వ తారీఖు వరకు ఈ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్ జరగనుంది. దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి సిద్ధమవుతున్న పావని, పేద కుటుంబం నుండి వచ్చిన కారణంగా, టెస్టులకు వెళ్లడానికి అవసరమైన విమాన టికెట్లు, కిట్, వసతి, ఇతర ఖర్చుల కోసం తగినంత ఆర్థిక స్తోమత లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**మందల పావని ఆవేదన:** ఈ అద్భుతమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేక పోతాననే ఆందోళనతో ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. “నా జీవిత కల సాకారమయ్యే ఈ సమయంలో, కేవలం ఆర్థిక ఇబ్బందుల కారణంగా వెనుకడుగు వేయాల్సి వస్తుందేమోనని భయంగా ఉంది. నేను కష్టపడి ప్రాక్టీస్ చేసి, దేశం తరపున ఆడటానికి సిద్ధమయ్యాను. దయచేసి ప్రభుత్వం తరపున, లేదా దాతలు ఎవరైనా నాకు ఆర్థికంగా సహకరించి, సహాయం అందించి, నా క్రీడా జీవితానికి ప్రోత్సాహం ఇవ్వాలని” ఆమె పత్రికా ముఖంగా అందరికీ విజ్ఞప్తి చేశారు. నిరుపేద కుటుంబ నేపథ్యం:మందల పావని నేపథ్యాన్ని పరిశీలిస్తే, ఆమె కుటుంబం అత్యంత నిరుపేద. రోజువారీ కూలి పనులపై ఆధారపడి జీవించే ఆమె తల్లిదండ్రులు, శివమ్మ వీరప్ప పావని క్రీడాకారిణి కావడానికి ఎంతో ప్రోత్సహించినప్పటికీ, ఇంత పెద్ద మొత్తంలో అయ్యే ఖర్చును భరించే స్థితిలో లేరు. ప్రోత్సాహం కోసం అభ్యర్థన:అంతర్జాతీయ వేదికపై భారతదేశానికి ప్రాతినిధ్యం వహించబోతున్న ఈ ప్రతిభావంతురాలైన క్రీడాకారిణికి చేయూతనివ్వవలసిందిగా క్రీడాభిమానులకు, దాతలకు, స్వచ్ఛంద సంస్థలకు, ప్రభుత్వ అధికారులకు మరియు స్థానిక ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి. మందల పావనికి తగిన సహాయం అందిస్తే, ఆమె తన కల నెరవేర్చుకోవడంతో పాటు, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురాగలదు.

## కష్ట సమయాల్లో టీడీపీ సభ్యత్వం ఆదుకుంటోంది : పరిటాల శ్రీరామ్

**ఇది జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచన వలనే**
**మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి 5లక్షల బీమా**
**బీమా పత్రాన్ని అందజేసిన పరిటాల శ్రీరామ్**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ టీడీపీ కార్యకర్త ఏదైనా జరిగి కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు సభ్యత్వ నమోదు అన్నది ఆదుకుంటోందని ధర్మవరం నియోజకవర్గ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ముదిగుబ్బ మండలం మలకవేముల గ్రామానికి చెందిన రూపేంద్ర ఇటీవల ప్రమాదంలో మరణించారు. రూపేంద్రకు టీడీపీ సభ్యత్వం ఉండటంతో ఆయన కుటుంబానికి 5లక్షల బీమా వర్తించింది. పరిటాల శ్రీరామ్ సహకారంతో వారికి బీమా పత్రం వచ్చింది. ఈ పత్రాన్ని ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రూపేంద్ర కుటుంబ సభ్యులకు అందజేశారు. ముందుగా రూపేంద్ర మరణం గురించి తెలుసుకుని వారి కుటుంబసభ్యులకు శ్రీరామ్ ధైర్యం చెప్పారు. ఇది పార్టీ తరుపున మీ కుటుంబానికి అందిస్తున్న సాయం మాత్రమేనని.. భవిష్యత్ లో మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆలోచన వలనే ఇలా కష్ట కాలంలో ఎంతో మంది కార్యకర్తల కుటుంబానికి సాయం అందుతోందన్నారు. ఒక కార్యకర్త గురించి ఇంతగా ఆలోచించే పార్టీ టీడీపీ తప్ప మరేది లేదని శ్రీరామ్ అన్నారు.

### కష్టపడ్డ కార్యకర్తలకే కమిటీల్లో మొదటి ప్రాధాన్యత

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఇప్పటికే ధర్మవరం రూరల్ మండల పరిధిలోని అన్ని విభాగాలకు చెందిన కమిటీలను పూర్తి చేసామని మండల స్థాయి అనుబంధ కమిటీలను కూడా పూర్తి చేయాలని ధర్మవరం రూరల్ మండలం టిడిపి నేతలు టిడిపి ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు మంగళవారం పట్టణ కార్యాలయంలో టిడిపి



నేతలతో మాట్లాడుతూ అనుబంధ విభాగాల్లో పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కమిటీల్లో స్థానం కల్పించాలని కోరారు ప్రభుత్వ పథకాలను సైతం ప్రజలకు తెలియజేసేలా ఉండాలని త్వరలో జరిగే స్థానిక ఎన్నికల కోసం సైతం పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, గొట్లూరు సహకార సంఘం చైర్మన్ మేకల రామాంజనేయులు,మాజీ మండల కన్వీనర్ గొట్లూరు శ్రీనివాసులు, రూరల్ కన్వీనర్ లక్ష్మన్న, ప్రధాన కార్యదర్శి విజయసారథి, జంగం నర్సింహులు, విజయ్ చౌదరి రాంపురం శీన, రాఘవ రెడ్డి ,పోతులనాగేపల్లి ఆదెప్ప, మల్లెని పల్లి చంద్ర తెలుగు మహిళా వెంకట లక్ష్మమ్మ, మోపురి రామ్మోహన్, గుత్తా సూర్యనారాయణ, భాస్కర్ చౌదరి, అమర సుధాకర్,పోతుకుంట రవి, ఐ టి డి పి రాము ,భాస్కర్ రెడ్డి, పోతుకుంట రమేష్ ,పవన్ కుమార్,సుబ్బారావు పేట విశ్వనాథ్, తదితరాలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ యంపిపి

గోరంట్ల, మేజర్ న్యూస్ : మండలం పరిధిలోని బూదిలి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదం మృతి చెందిన శంకర్ నాయక్ కుటుంబన్ని మాజీ యంపిపి విద్య ధరణి పరామర్శించారు.



నిన్నటి బూదిలి తండాకు చెందిన రైతు శంకర్ నాయక్ రోడ్డు దాటుతుండగా ఒక వాహనం అతనిని ఢీకొనగా అక్కడికక్కడే అతను మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న మాజీ ఎంపీపీ శ్రీమతి నిమ్మల విద్యాధరణి ఆ కుటుంబాన్ని స్థానిక నాయకులతో కలిసి పరామర్శించి ఆ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఈడిగ మంజునాథ్, ఈడిగ కుమార్ గౌడ్, గంధం బాలాజీ, శేషాద్రి, ఈడిగ రవి, బొంబాయి శ్రీరామ్, షబ్బీర్, రామచంద్ర, షఫీ, ధనుంజయ నాయక్, జావితి బయప్ప, వెంకటరమణ నాయక్, గంధం చంద్ర, జయరాం నాయక్, సోము నాయక్ వెంకటేష్ నాయక్ రామకృష్ణ నాయక్, వృషభ దేవుడు, దేవాంగం, నరేష్, చాంద్, వడ్డి నరేష్, తేజ తదితరులు పాల్గొన్నారు.

**అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక**

## ప్రధాన కార్యదర్శిగా నరెద్దుల రాజారెడ్డి



గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల మండలానికి చెందిన రచయిత నరెద్దుల రాజారెడ్డి రచనా ప్రతిభను గుర్తించి అంతర్జాతీయ శ్రీ శ్రీ కళావేదిక తరపున జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. అంతర్జాతీయ సాహిత్య సామాజిక సేవా సంస్థ శ్రీ శ్రీ కళావేదిక శ్రీ సత్యసాయి జిల్లా నూతన కమిటీలో భాగంగా ఆ సంస్థ సిఈఓ కళారత్న కత్తిమండ ప్రతాప్ ప్రధాన జిల్లా కార్యదర్శిగా నరెద్దుల రాజారెడ్డిని నియమించడం జరిగింది. . ఈ సంస్థ తరపున నిరంతరం కవితా పోటీలు కవి సమ్మేళనాలు, కవితా గోష్టి, పుస్తక ఆవిష్కరణలు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తుంటారు. నరెద్దుల రాజారెడ్డి సాహిత్య సేవలకు గాను స్పందించి జిల్లా శ్రీ శ్రీ కళావేదిక ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేస్తూ ప్రశంసా పత్రం ప్రధానం చేయడం జరిగింది.

## ఎల్లమ్మకు కార్తీకమాసం పూజలు
## నిర్వహించిన ఎమ్మెల్యే పరిటాల సునీత..



**రామగిరి మేజర్ న్యూస్:** కార్తీక మాసం పర్వదినం సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురం గ్రామంలోని పరిటాల ఇలవేల్పు దైవం ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర మంగళవారం కార్తీక దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు.అనంతరం పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పీఎం కిసాన్ రెండో విడత నిధులు రేపు విడుదల!

**ఎమ్మెల్యే పరిటాల సునీత**



చెన్నెకొత్తపల్లి :(మేజర్ న్యూస్ముఖ్యమంత్రి/ప్రధానమంత్రి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పి యం కిసాన్ పథకంలో భాగంగా రెండో విడత నిధులను కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వం రేపు (నవంబర్ 19, 2025) విడుదల చేయనుంది. ఈ విడతలో అర్హులైన ప్రతి రైతు ఖాతాలో ?7,000 చొప్పున జమ కానున్నాయి. రైతన్నలకు లబ్ధి చేకూర్చే ఈ శుభ సందర్భంగా, ప్యాదిండి గ్రామంలో ‘అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్’ పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమానికి రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు తెదేపా మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి తెలిపారు.

## తిప్పయ్య ఘాటు వద్ద నివాళులు

**- టిడిపి సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి.**



రామగిరి మేజర్ న్యూస్: రామగిరి మండలం టిడిపి సీనియర్ నాయకులు ఎల్ నారాయణ చౌదరి తండ్రి తిప్పయ్య చౌదరి 8 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని గరిమేకులపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులతో కలసి తండ్రిఘాటుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు పార్టీ సమన్వయంలో తిప్పయ్య చౌదరి కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తిప్పయ్య చౌదరి జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్,మండల సహాయ వ్యవసాయ సొసైటీ అధ్యక్షులు ముత్యాలు పాల్గొన్నారు.

## అయోధ్యకు సైకిల్ యాత్ర ప్రారంభం



బత్తలపల్లి మేజర్ న్యూస్: మండలం పరిధిలోని గంటాపురం గ్రామానికి చెందిన జాంపుల శ్రీనివాసులు మంగళవారం అయోధ్యకు సైకిల్ యాత్రను ప్రారంభించారు. గంటాపురంలోని రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు రామాలయం ట్రస్ట్ సభ్యుల సమక్షంలో ఈ యాత్రను లాంఛనంగా ప్రారంభించారు.అయోధ్య శ్రీరాముని దర్శనం కోసం శ్రీనివాసులు ఈ సుదీర్ఘ సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టడం అభినందనీయమని గ్రామస్తులు కొనియాడారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాధికారి హెచ్ నాగరాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మరియు శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనతో పాటు స్వచ్ఛభారత్ స్వర్ణాంధ్ర, గ్రంథాలయ ఆవశ్యకత పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున బహుమతులు అందజేస్తామని గ్రంథాలయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీనారాయణమ్మ, శ్రీ టీచ్ ప్రధానోపాధ్యాయుడు ఆర్కే తిమ్మారెడ్డి, క్లర్క్ షేక్షావలి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైనది వైద్య వృత్తి: కలెక్టర్ ఒ. ఆనంద్

## కన్నుల పండువగా వైద్య విద్యార్థుల ఫ్రెషర్స్ డే



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 18 :** 2025 సంవత్సరం వైద్య విద్యార్థుల ప్రెషర్స్ డే అత్యంత సందడిగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమం అనంతపురం వైద్య కళాశాల ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. వైద్యవృత్తి అత్యంత విలువైనదని, టెక్నాలజీ అత్యంత వేగంగా మారుతున్న ఈ కాలంలో ఎప్పటికప్పుడు అప్డేట్ అవుతూ నైపుణ్యలైన వైద్యులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు. వైద్య వృత్తిలో ఉన్నత స్థానాలకు చేరుకొని కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, సమాజానికి సేవలు అందించాలని కలెక్టర్ ఆనంద్ విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. విజయ శ్రీ మాట్లాడుతూ అధ్యాపక బృందం యొక్క మార్గదర్శకత్వంలో చదువుతోపాటు చక్కటి నడవడికను కూడా అలవర్చుకోవాలన్నారు. సబ్జెక్టుపై పట్టు సాధిస్తే భవిష్యత్తులో చదివే ఉన్నత విద్యలో ముందు వరుసలో ఉంటారని ఆమె విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎల్ సుబ్రహ్మణ్యం, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ షరోన్ సోనియా, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ మధు, డాక్టర్ శంకర్ నాయక్, ఫార్మకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పద్మ శ్రావణి, ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాలేటి చంద్రశేఖర్, పలువురు విభాగాధిపతులు, వైద్యులు, స్టూడెంట్లు పాల్గొన్నారు. ప్రెషర్స్ డే సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.



# ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేయాలి

## ఎంపీపీ ఆదినారాయణ యాదవ్




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఆశయ సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని, గ్రామీణ సమస్యల పరిష్కారం, మౌలిక వసతుల కల్పనకు ప్రజాభీష్టం మేరకు ప్రణాళిక రూపొందించాలని మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. గత వైకాపాలనలో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడి, మౌలిక వసతుల లేమి కారణంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రజ లు కూటమి ప్రభుత్వం పై ఎన్నో అంచనాలతో అధికార అందించారని వారి అంచనాల మేరకు, సంక్షేమం అభివృద్ధి, రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, వాటి ఫలితాలు ప్రారంభమయ్యాయన్నారు. భవిష్యత్ తరాల ఉన్నతి కోసం పరిశ్ర మలు, ఐటీ , వాటి ఆధారిత రంగాల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున సమా వేశాలు, ఒప్పందాలు చేసుకుంటుందని తెలిపారు. అలాగే పట్టణాలకు దీటుగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ఉపాధి కల్పన, మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున కేంద్ర, రాష్ట్ర నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నారని తెలిపారు. మండల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సైతం కూటమి ప్రభుత్వ ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు అందించాలని, భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించి అమలు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం వివిధ శాఖల ప్రగతి భవిష్యత్తు ప్రణాళికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ చిన్న బాలముని, ఎంపీడీవో శకుంతల, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండలకేంద్రంలోని 58వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాలలో సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు మంగళవారం వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయుడు వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ఈ పోటీల వలన విద్యార్థిని, విద్యార్థులకు చిన్నతనం నుండి పోటీతత్వం అలవాటు ఏర్పడుతుందని, అంతేకాకుండా గ్రంథాలయంలో వివిధ పుస్తక పఠనం చేయడం వల్ల మంచి జ్ఞానం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. పరీయా భాను, ఉపా ధ్యాయులు వెంకట్రా మిరెడ్డి, యస్.వహీదా విద్యార్థులు పాల్గొన్నారు.

# కదిరి కొండ చుట్టూ.. గిరి ప్రదర్శన



**కదిరి, మేజర్ న్యూస్:** ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం పురస్కరించుకొని కదిరి పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి కదిరి కొండ చుట్టూ భక్తులు గిరి ప్రదర్శన గావించారు. కొండల నారసింహుడుగా, కాటమ రాయు డుగా స్తోత్రాద్రి కొండపై చెంచు లక్ష్మి సమేతంగా వెలిశారు శ్రీ లక్ష్మీనరసింహుడు. అటువంటి పవిత్రమైన కొండకి ప్రతి నెలా భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక నుంచి శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి తూర్పు రాజగోపురం వద్ద నుంచి పాదయాత్రగా బయలుదేరి శ్రీ వారు వెలసిన స్తోత్రాద్రికి హారతి ఇచ్చిన అనంతరం హరినామ కీర్తనలతో, గోవింద నామ స్మరణతో శ్రీ వారి స్తోత్రాద్రి గిరి ప్రదక్షిణం చేశారు. శ్రీ వారి ఖాద్రీ గిరిప్రదక్షిణ విచ్చేస్తున్న భక్తులకు ఆలయ అధికారులు , పట్టణ ప్రముఖులు , శ్రీ ఖాద్రీ నృసింహ సేవా సమితి సభ్యులు తీర్థప్రసాదాలు , అల్పాహారం , మంచినీటి , మజ్జిగ ప్యాకెట్లను అందించారు. భక్తుల సౌకర్యార్థం రహదారిని ఏర్పాటు చెయ్యాలని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కదిరి కొండ ఆలయం వద్ద భక్తుల కు అల్పాహారం సదుపాయం కల్పించిన రజినీకాంత్ , ధర్మా రెడ్డి , నంగి లక్ష్మిరెడ్డి వార్లకు వారి మిత్ర బృందానికి,గిరిప్రదక్షిణ లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆశీస్సులు లభించాలని శ్రీ ఖాద్రీ లక్ష్మీ నృసింహ సేవా సమితి సభ్యులు ప్రార్థించారు.

# నల్లమాడలో ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉత్సవాలు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో మంగళవారం అఖిలభారత సహకార 72వ వారోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సబ్ డివిజన్ అధికారి శివ శంకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, సహకార సంఘం యొక్క విశిష్టతను వివరించి సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సీఈవో కేశవులు, ఆదినారాయణ, శ్రీరాములు, సుధాకర్, డైరెక్టర్లు గంగులప్ప నాయుడు, నాగే నాయక్, తెలుగు దేశం నాయకులు డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, కోట్ల మంజు రెడ్డి, మాజీ డైరెక్టర్ నరసింహులు, అరవింద్ బాబు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశవ, మైలే రామచంద్ర, ఈశ్వర్, డీలర్ నరసింహులు, రమేష్ బాబు, గంగాధర్, నరసింహులు,ఆటో బాషా, ప్రభాకర్, నారాయణ నాయక్, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# రైతులకు ఉలవలు పంపిణీ



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలం రైతులకు ప్రత్యామ్ పంటలు వేయడానికి ప్రత్యామ్నాయ పంటలు వేయడానికి ప్రభుత్వం నుంచి పంపిణీ చేసిన ఉలవలు ఇతర విత్తనాలను మంగళవారం వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో మండల రైతులకు పంపిణీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారి హబ్బుల్ హక్ తెలిపారు. ప్రభుత్వం నుంచి పంపిణీ చేసిన ప్రత్యామ్నాయంగా విత్తనాలనుసాగు చేసుకోవాలని కోరారు. క్రమంలో శిరీష, నారాయణస్వామి, పలు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా 72వ ప్రాథమిక వ్యవసాయ సంఘం వారోత్సవాలు



**అమరాపురం మేజర్ న్యూస్ నవంబర్ 18:** రైతుల అభివృద్ధి సహకార సంఘాల లక్ష్మని అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం నందు ఘనంగా 72వ వారోత్సవాల కార్యక్రమం తోటి నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించి గీతాన్ని ఆలకించారు. వారు మాట్లాడుతూ సహకార వ్యవస్థ బలపడితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలపడుతుందని తెలిపారు. సంఘం ద్వారా రైతులకు అర్హతను బట్టి రుణాలు, ఎరువులు, విత్తనాలు, ధాన్యం, టార్పలిన్ లు కొనుగోలు సేవలు పారదర్శకంగా అందిస్తున్నామని సంఘం అధ్యక్షుడు గణేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కె నరసింహ మూర్తి, మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, సీనియర్ నాయకుడు మారుతి ప్రసాద్, డీలర్ సంఘం మండల అధ్యక్షుడు తిప్పేస్వామి, సంఘం సీఈఓ మంజునాథ్, సిబ్బంది గురుమూర్తి, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, బిఎస్ నాగరాజు, చిట్టాదుకు మాలింగప్ప, మద్దనకుంట రఘు, కో కన్వీనర్ చెన్నప్ప, సీనప్ప, తమ్మరయప్ప, నిరంజన్, మంజున్న, గురు సిద్ధప్ప, శివన్న, చిక్కన్న అలానే వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు పోటీలు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్:** 58వ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా మంగళవారం చిలమత్తూరు మండల కేంద్రంలోని శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన వక్తృత్వము, చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలిపారు. 45 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొ న్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాలు 20వ తేదీ ముగింపు రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శశికళ , ఉపాధ్యాయులశేషాద్రి, హర్షవర్ధన్ రెడ్డి , పీఈటి రామ్మూర్తి నాయక్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సత్యసాయి రథోత్సవం

### బ్రహ్మోత్సవాలను తలపించిన వేడుకలు..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:-** శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలలో భాగంగా జరిగిన శ్రీ సత్యసాయి బాబా రథోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మంగవారం ఉదయం ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరంలో శ్రీ సత్యసాయి వ్రతాలు జరిగాయి. ఈ వ్రతాలలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తి తో పాటు సీతరామ లక్ష్మణ విగ్రహాల ఊరేగింపు జరిగింది. శ్రీ వేణుగోపాల్ స్వామి విగ్రహాన్ని పల్లకి ద్వారా ఊరేగింపు తీసుకువచ్చారు. శ్రీ సత్య సాయి ట్రస్టు సభ్యులు రత్నాకర్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తదితరులు







నూతనంగా తయారైన రథం ను ప్రారంభించారు. పెద్ద వెంకమ రాజు కళ్యాణమండపం నుంచి గోపురం వద్దకు రథం ను తీసుకువచ్చారు. ప్రశాంతి నిలయంలోని సాయి కుల్వంత్ సభ మందిరం నుంచి నూతనంగా తయారుచేసిన శ్రీ సత్య సాయి బాబా బంగారు విగ్రహాన్ని ట్రస్ట్ వర్గాలు రథం పైకి చేర్చారు. నూతనంగా వెండితో తయారైన రథం పైకి శ్రీ సత్య సాయి బాబా బంగారు విగ్రహాన్ని చేర్చడంతో భక్తులు చేసిన సాయి నామస్మరణతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. వెండి రథం పైకి శ్రీ సత్య సాయి బాబా బంగారు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, నాగానంద, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు అంతర్జాతీయ అధ్యక్షులు నిమిష పాండే, శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, మాజీ పార్లమెంటు సభ్యులు - సినీ నటుడు మురళీమోహన్,స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మిరెడ్డి పట్టాభిరాం,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తదితరులు రథోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ సత్య సాయి రథోత్సవం సందర్భంగా డ్రోన్ ల ద్వారా పూలను వెదజల్లడం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రత్నాకరం కొండమరాజు ఏర్పాటుచేసిన 100 కిలోల కేక్ ను ట్రస్టు సభ్యులు రత్నాకర్ కట్ చేసి భక్తులకు అందజేశారు.

## నేడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాక

- సత్యసాయి శత జయంతోత్సవాలకు హాజరు
- హిల్ వ్యూ స్టేడియంలో భక్తల నుద్దేశించి ప్రసంగం
- మహిళా దినోత్సవంలో పాల్గొంటున్న వైనం
- స్వాగతం పలకనున్న గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం, ఐటీ.మంత్రి, ట్రస్ట్ సభ్యులు

శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్: దేశ ప్రధాని నరేంద్రమోదీ బుధవారం ఉదయం పుట్టపర్తి విచ్చేస్తున్నారు. భగవాన్ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని పుట్టపర్తికి రానున్నారు. బుధవారం ఉదయం 9.45 గంటలకు ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్పోర్టు కు చేరుకుంటారు. ఎయిర్పోర్ట్ లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖామాత్యులు నారా లోకేష్, తో పాటు కేంద్ర రాష్ట్ర మంత్రులు సత్యసాయి ట్రస్టు సభ్యులు స్వాగతం పలకనున్నారు. అక్కడినుంచి గవర్నర్, అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ తో కలసి ప్రశాంతి నిలయానికి చేరుకొని 10.30 గంటలకు సత్యసాయి సమాధిని దర్శించుకుంటారు. అక్కడినుంచి హిల్ వ్యూ స్టేడియం కు చేరుకుంటారు. అక్కడ జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. హిల్ వ్యూ స్టేడియంలో జరిగే సత్య సాయిబాబా జయంతి లో పాల్గొంటారు. అనంతరం అంతర్జాతీయ సత్యసాయి మహిళా దినోత్సవం లో పాల్గొని ప్రసంగిస్తారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## డిప్లొమా పారామెడికల్ కోర్సులు

### స్పాట్ అడ్మిషన్‌కు దరఖాస్తులకు ఆహ్వానం

అనంతపురం, మేజర్ న్యూస్ ఈరోజు జరిగిన పత్రికా సమావేశం లోఆంధ్రప్రదేశ్ అలైడ్ ప్రొఫైసినల్ కౌన్సిల్ కమిటీ అధ్యక్షులు డా అబ్దుల్ రజాక్ గఫూర్ మాట్లాడుతు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అలైడ్ హెల్త్ కేర్ ప్రొఫైసినోల్ కౌన్సిల్ వారి ఆధ్వర్యంలో డా కె యస్ ఏ ఆర్ గఫూర్ ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ లో డిప్లొమా మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, డిప్లమానేస్తిసియా టెక్నీషియన్, డిప్లమా ఓటీ అసిస్టెంట్ టెక్నీషియన్, డిప్లమా ఆప్తమాలిక అసిస్టెంట్, డిప్లమా డయాలసిస్ టెక్నీషియన్, డిప్లమా ఇమేజ్ టెక్నీషియన్ మొదలగు కోర్సులను స్పాట్ అడ్మిషన్ కొరకు ఆహ్వానము,
స్థలం : డాక్టర్ కె ఎస్ ఏ ఆర్ గ ఫూర్ హాస్పిటల్స్ సంగమేష్ నగర్ 80 అడుగుల రోడ్డు అనంతపురం నందు జరుగును, ఈ కోర్సులపై చేరదలుచు వారు పై అడ్రస్ అందుకు సంప్రదించండిఈ కార్యక్రమం లో షబ్బీర్, జీలన్, డా మమతశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు



## అల్ట్రా సౌండ్ వద్ద ఘర్షణ

### ఇస్తానుసారంగా వ్యవహరిస్తున్న సిబ్బంది
### రోగుల మీదికే దౌర్జన్యం
### చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ వద్ద మంగళవారం ఘర్షణ చోటు చేసుకుంది. వరుసలో వస్తున్న రోగులను కాదని మధ్యలో వచ్చే వారికి ప్రాధాన్యత కల్పిస్తూ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అనంతపురం జిల్లా సింగనమల మండలం అలంకరాయునిపేట గ్రామానికి చెందిన నాగ ముని అనే వ్యక్తి ఘర్షణకు దిగాడు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగులకు వైద్యం అందాలంటే ఎన్నో కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొని ఉందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం ఏదో ఒకచోట ఘర్షణ చోటు చేసుకుంటుందని కనీసం బాధ్యత కూడా వ్యవహరించకుండా ఉన్నతాధికారులు చూస్తున్న వ్యవహారం తీవ్ర ఇబ్బందికరంగా ఉందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిత్యం అనేక ఘర్షణలు దాడులు జరుగుతున్నాయని రోగులను పట్టించుకునే వారు లేరు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.



# ఆరోగ్య భద్రత కోసమే కోటి సంతకాల సేకరణ

**దర్గా హొన్నూర్ గ్రామాలలో కోటి సంతకాల సేకరణ**

**కోటి సంతకాలతో ప్రైవేటీకరణను అడ్డుకుందాం**



**బొమ్మనహాళ్ మేజర్ న్యూస్ :** బొమ్మన హాళ్,మండలం దర్గా హొన్నూరు గ్రామాలలో రాయదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త మెట్టు, గోవిందరెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైద్య కళాశాలలు ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మనహాళ్ మండలం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రామాంజనేయులు, ఎంపీటీసీ రామకృష్ణ , యూత్ అధ్యక్షుడు బడిగే వన్నూరు స్వామిమాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి బడుగు,బలహీన వర్గాలకు వైద్య విద్యను అందించాలన్న సంకల్పంతో 17 మెడికల్ కాలేజీలను మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది. దానితోపాటు ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తయి కళాశాలలో వైద్య బోధన కూడా ప్రారంభించడం జరిగింది. దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం ఈ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఆర్థిక స్వలాభం కోసం ప్రైవేటుపరం చేసి బడుగు,బలహీన వర్గాల కుటుంబాలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రను ప్రతి ఒక్క పౌరుడు ఖండించి,దీనికి నిరసనగా కోటి సంతకాల సేకరణ చేసి ప్రభుత్వంలో మార్పు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బండూరి వన్నూరు స్వామి, మొండి వన్నూరు స్వామి, వన్నల్లి నాగేంద్ర ,జి ఎర్ర స్వామి, హరిజన నాగరాజు ,హరిజన వన్నూరు స్వామి, అంజి జలంధర్ బంగారప్ప , మురిడప్ప, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాడిమర్రిలో విద్యార్థులకు బహుముఖి పోటీలు!



తాడిమర్రి మేజర్ న్యూస్ : జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు తాడిమర్రిలో ఉల్లాసంగా కొనసాగుతున్నాయి. ఈ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులలోని సృజనాత్మకత, విశ్లేషణాత్మక నైపుణ్యాలను వెలికితీయడానికి తాడిమర్రి శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివిధ పోటీలను నిర్వహించారు. గ్రంథాలయాధికారి శీనా నాయక్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వం (ఉపన్యాస పోటీ), మరియు క్విజ్ వంటి అంశాలపై పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు అత్యంత ఆసక్తితో, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ మాట్లాడుతూ, విద్యార్థుల భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. "ఇలాంటి పోటీల వల్ల విద్యార్థులలో విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన మెరుగుపడటంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసం కూడా పెరుగుతుంది. నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవడానికి పాఠశాల దశ నుంచే విద్యార్థులు సిద్ధం కావాలి," అని ఆమె నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు పర్వీనా బాను, పుష్ప రాగిణి, నాగజ్యోతి, శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ వేదికను విద్యార్థులు ఒక అవకాశంగా భావించి, పోటీల్లో చురుగ్గా పాల్గొని అత్యున్నత స్థాయిలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. "సాధనతో సాధించలేనిది ఏమీ లేదు" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. ఈ పోటీల నిర్వహణలో, ప్రధానోపాధ్యాయులు అరుణ , ఉపాధ్యాయులు పర్వీన , పుష్ప రాగిణి నాగజ్యోతి , శ్రీనివాస్ లతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల విజేతలకు త్వరలోనే బహుమతులు అందజేయనున్నట్లు గ్రంథాలయాధికారి శీనా నాయక్ సంస్థ తెలిపింది.

# మత్తుపదార్థాల వాడకంతో జీవితం నాశనం

**-అవగాహన ర్యాలీలో ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**




రాయదుర్గం, మేజర్ న్యూస్: ఇష్టంతో కష్టపడి చదివి గురువుల మార్గదర్శనం తల్లిదండ్రుల ఆశయాల మేరకు ఉన్నతజీవితం గడపాల్సిన విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విజయలక్ష్మి సూచించారు. డ్రగ్స్ నివారణ పై స్థానిక కళాశాల నుండి లక్ష్మీబజార్ లోని పెట్రోల్ బంక్ వరకు ఆమె ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు మత్తుకు బానిసలు కావద్దని, తద్వారా ఆరోగ్యం పాడు చేసుకుని తల్లి దండ్రులకు గుండెకోత మిగల్చవద్దని ఆమె సూచించారు. తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి , మంచి ఉద్యోగాలు పొంది, ఉన్నతంగా జీవించాలనే తల్లితండ్రులు కష్టపడి చదివిస్తున్నారనే విషయాన్ని గుర్తించు కోవాలన్నారు. వారి కలలను సాకారం చేయడానికి ప్రతి విద్యార్థి ప్రతిజ్ఞ బూనాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.నగేష్, వీరేష్, ఆదిల్ భాష ఓబుళేసు, రూపావతి, సుబ్రహ్మణ్యస్వామి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎర్రన్న ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థినులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు.

**- గ్రంథాలయ శాఖ అధికారి సత్యం బాబు.**

మడకశిర మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు 58వ గ్రంథాలయ వారోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం స్థానిక పట్టణంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ప్రాథమికోన్నత పాఠశాల వద్ద విద్యార్థినులకు వ్యాసరచన, వకృత్వపు అదే విధంగా చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించామని గ్రంథాలయం శాఖ అధికారి సత్యంబాబు తెలిపారు. ఈ పోటీలలో 58 మంది విద్యార్థినిలు పాల్గొన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శకుంతల, ఉపాధ్యాయులు శివన్న, రాధ, విద్యార్థినిలు తదిత రులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు వ్యాస, వక్తృత్వ, క్విజ్ పోటీలు



చెన్నేకొత్తపల్లి(మేజర్ న్యూస్ 58వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని చెన్నేకొత్తపల్లి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో మంగళవారం (18/11/2025) మంగళవారం విద్యార్థులకు వివిధ రకాల పోటీలను విజయవంతంగా నిర్వహించారు. పోటీల నిర్వహణగ్రంథాలయ అధికారి కె. జయరాం పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు క్విజ్ పోటీలు జరిగాయి. స్థానిక హైస్కూల్ హెడ్మాస్టర్ ఓబులమ్మ ముఖ్య అతిథిగా హాజరై, ఈ పోటీలను ప్రారంభించి, నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ప్రముఖులు "కథలు ప్రజలపై ఏవిధమైన ప్రభావాన్ని చూపిస్తాయి" అనే అంశంపై విద్యార్థులకు విలువైన వివరణ ఇచ్చారు. పుస్తకాలు మరియు కథల ప్రాముఖ్యతను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాసరి నారాయణ, నాగరత్నమ్మ, రాములతో పాటు గ్రంథాలయ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "ఈరోజు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున ఘనంగా బహుమతులు అందజేయడం జరుగుతుంది" అని గ్రంథాలయ అధికారి కె. జయరాం తెలిపారు.

# శ్రీ మారెమ్మ దేవాలయంలో దీపోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మారెమ్మ దేవాలయంలో దీపోత్సవ వేడుకలు మరియు కార్తీకమాసం సందర్భంగా ఆఖరి మంగళవారం పురస్కరించుకొని శ్రీ మారెమ్మ అమ్మవారికి ఉదయం నుంచి పంచామృతాభిషేకం, విశిష్ట పూజా కార్యక్రమంలు నిర్వహించారు. అంతరం అమ్మవారిని పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం మంగళహారతి ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించి సాయంత్రం దేవాలయం ఆవరణంలో దేవాలయం నందు మహిళా భక్తుల శ్రీ మారెమ్మ అమ్మవారికి దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

# ఆర్థిక సహాయాన్ని అందించిన బిజెపి నాయకులు



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణంలోని 29వ వార్డుకు చెందిన షేక్ మహబూబ్ బాషా కుమారుడు షేక్ ఫారూఖ్ ఎడిమా వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని బిజెపి నాయకులు మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకుని వెళ్ళగా మెరుగైన వైద్య చికిత్స కొరకు ఏర్పాటు చేయడం జరిగిందని చేనేత నాయకులు గిర్రాజు నగేష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అనంతరం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని కూడా అందించడం జరిగిందని తెలిపారు. తదుపరి కుటుంబ సభ్యులు బిజెపి నాయకులకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, మంజునాథ గౌడ్, నాగభూషణ ఆచారి, ప్రదీప్, రాజేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ.



**మడకశిర,మేజర్ న్యూస్:**శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు మంగళవారం పుట్టపర్తి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వారు పుష్పగుచ్చం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.

# వైభవంగా సత్యసాయి శతజయంతి వేడుకలు



## ప్రభుత్వాలు మారినా పూర్తి నిర్మాణానికి నోచుకోని అంగన్వాడి సొంత భవనం

### అద్దె గదుల్లో కొనసాగుతున్న అంగన్వాడి సెంటర్



కుందుర్పి, మేజర్ న్యూస్ : ప్రజాఅవసరాల్లో భాగంగా ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుంది ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అంగన్వాడి సెంటర్ల ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. ఆ అంగన్వాడి సెంటర్లు అద్దె భవనంలో కొనసాగకుండా సొంత భవనాలను కూడా నిర్మిస్తుంది. ఐతే అలాంటి భవనాలు కొందరి అధికారుల నిర్లక్ష్యం కారణంగానో పరిస్థితులు అనుకూలించకనో వాటి నిర్మాణాలు ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారిన వాటి నిర్మాణపనులు పూర్తి కాలేకపోవడం బాధాకరం. మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి సెంటర్ గత తెలుగుదేశం ప్రభుత్వంలో సొంతభవనం మంజూరు అయింది. భవన నిర్మాణం పూర్తి అయ్యి కేవలం ప్లాస్టింగ్, రంగులు, వేయకుండా మధ్యలోనే నిర్మాణం ఆగిపోయింది. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆభవనం పూర్తి నిర్మాణానికి సహకరించకపోవడంతో అర్ధాంతరంగా ఆగిపోయింది. నాటి శిశు సంక్షేమశాఖ మంత్రి సైతం కనికరించకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా నిలిచిపోయింది. దీంతో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల పాలిట ఇబ్బందిగా మారిన అంగన్వాడి అదే భవనంలోనే కొనసాగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని అంగన్వాడీలో కొనసాగుతున్న ఈ అద్దె భవనానికి అర్ధాంతరంగా ఆగిన భవన నిర్మాణం వెంటనే పూర్తి చేసి సొంత భవనంకు మోక్షం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## అనారోగ్యంతో వైసీపీ మైనారిటీ నాయకుడు చాంద్ బాషా మృతి

### నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన వైసీపీ మైనారిటీ నాయకుడు చాంద్ బాషా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య అనంతపురంలోని వారి నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త బిక్కిహరి, ఎనుముల దొడ్డి సర్పంచ్ తనయుడు విజయకుమార్, విద్యార్థి విభాగం నాయకుడు షేక్షావలి తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప మాల ధరించిన విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : స్థానికి గుంతకల్లు పట్టణంలోని అరవింద్ నగర్ లో ఉన్నటువంటి ఎస్ ఎన్ టి మేరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ (చర్చ్ స్కూల్ ) లో అయ్యప్ప మాల ధరించినటువంటి విద్యార్థినిని లోపలికి రానీయకుండా మాల ధరించావు కావున లోపలికి అనుమతి లేదని లోపలికి రావాలి అంటే మాల తొలగించి పాఠశాల దుస్తులను ధరించి లోపలికి రావాలని విద్యార్థికి విద్యార్థి తల్లిదండ్రులకు హుకుం జారి చేశారు. ఈ విషయాన్ని వెంటనే వారి తల్లి దండ్రులు మాకు తెలియచేశారు. కావున మేము మీకు తెలియజేయటం ఏమనగా ఆర్టికల్ 25 ప్రకారం భారత రాజ్యాంగంలో ఉన్న విధంగా ఈ దేశంలో ఉన్నటువంటి ప్రతి పౌరుడు, పౌరురాలు తమకు నచ్చిన మతాన్ని ఆచరించవచ్చు అని చెపుతుంది. అలాగే ఆర్టికల్ 28 ప్రకారం విద్యాసంస్థలలో మతపరమైన బోధన మరియు ఆరాధనలో పాల్గొనే స్వేచ్ఛను అందిస్తుంది అని చెపుతుంది కాబట్టి భారత రాజ్యాంగం ప్రకారం పాఠశాలలో హిందూ మతానికి సంబంధించిన మాలదరించిన విద్యార్థులను అనుమతించాలని అలాగే అనుమతించని అలాంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏంఈఓ కు వినతి పత్రం అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మంజుల వెంకటేష్, మొండ్ల కేశవ ఏపీ చక్రపాణి లింగేశ్వర్, బసిరెడ్డి, అయ్యప్ప మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టంను నిర్వీర్యం చేసేకుట్ర

### అవినీతి బయటపడుతుందని మేనేజ్ చేస్తున్న డిటి

### తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

కుందుర్పి, మేజర్ న్యూస్ : సమాచార హక్కు చట్టాలను కొందరు ప్రభుత్వ అధికారులు నిర్వీర్యం చరిస్తున్నారని దానిని వ్యతిరేకిస్తూ కుందుర్పి మండల సమాచారం హక్కు చట్టంకమిటి ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చెప్పట్టారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్ష, కార్యదర్శిలు గోపాల్, హనుమంతులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అధించాల్సిన సేవలతో ఎక్కడేనా అవినీతి జరిగితే అలాంటి చోట అవినీతి కట్టడి చేయటానికి ప్రజలు ఆయుధంగా వాడుకొనేందుకు సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగిస్తారని ఐతే ఒక్కరి, ఇద్దరి అధికారుల నిర్లక్ష్యం కారణంగా సమాచార హక్కు చట్టం నిబంధనలు ప్రకారం ఫిర్యాదు దారులకు సమాచారం ఇవ్వకుండా చట్టని తొక్కిపెట్టే అధికారులపే చర్య తీసుకోవాలన్నారు. కుందుర్పి తహసీల్దార్ కార్యాలయంలో అవినీతి రాజ్యం తేలుతుందని దాని కట్టడిచేయటానికో, తొలగిచటనికో సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసిన పూర్తి సమాచారాన్ని ఇవ్వకుండా అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే అడ్డదారులలో ప్రజలను మభ్యపెద్దుతున్న డిప్యూటీ తహశీల్దార్ తిప్పేస్వామి పై చర్యలు తీసుకోవాలని




డిమాండ్ చేశారు. హక్కుచట్టం 2005 లో నేటిదాకా ధారఖాస్తు చేసున్న తిప్పేస్వామి సమాచారాన్ని ఇవ్వలేదన్నారు. చట్టం ప్రకారం పిఐఓగా తహసిల్దార్ ఎపిఐఓగా, ఉప తహసిల్దార్ కొనసాగాలి 2005వ సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు చట్టం ప్రకారం కొనసాగించారు. ఆ తర్వాత డిటిగా తిప్పేస్వామి బాధ్యతలు చేపట్టాకా చట్టాన్ని నిర్వీర్యంలో భాగంగా ఆఫీసుకు అధికారులు ఎవరు వచ్చినా తన ఆధీనంలోకి తీసుకొని ఆఫీసులో జరుగుతున్న అవినీతి ఎక్కడ బయటపడుతుందోనన్నభయం. దరఖాస్తుదారుల కు సమాచారం అందించడం లేదన్నారు. ఆఫీసులో అవినీతికి రక్షించేందుకు నిబంధనలకు విరుద్ధంగా పిఐఓ డిటి, ఏపిఐఓగా సీనియర్ అసిస్టెంట్ గా డిటి తిప్పేస్వామి కొనసాగుతున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని చట్టం ప్రకారం సమాచారం అందిచాలన్నారు. అనంతరం తహసీల్దార్ ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ గౌరవ అధ్యక్షులు గోపాల్, కార్యకర్తలు హనుమంతు, మహేష్, తిరుపాల్ అనేకమంది ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల ఆవశ్యకతపై వ్యాసరచన పోటీలు

### ఐదో రోజు కొనసాగిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : జిల్లా గ్రంథాలయ కార్యదర్శి రమ ఆదేశాల మేరకు శాఖ గ్రంథాలయం ఉరవకొండలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు కొనసాగుతున్నాయి. గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి మంగళవారం బడి పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో నేటి సమాజంలో గ్రంథాలయాలు వాటి ఆవశ్యకత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి వై ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి వేదికలను అవకాశంగా భావించి విద్యార్థిని, విద్యార్థులు అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సాధనతో సాధించలేనిది ఏదీ లేదని, ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఒక నిర్దిష్ట సమయాన్ని ఎంచుకోవాలని సూచించారు. అక్కడ అందుబాటులో ఉన్న పుస్తకాలతో పాటు పత్రికలను చదివి జ్ఞానం పట్ల సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని దిశానిర్దేశం చేశారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెంచేందుకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజు నవంబర్ 20న బహుమతుల ప్రధానం ఉండునని గ్రంథాలయ అధికారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## తిప్పేస్వామికి నివాళులర్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్య



శెట్టూరు, మేజర్ న్యూస్ : ములకలేడు గ్రామానికి చెందిన పోస్టల్ ఉద్యోగి తిప్పేస్వామి నాగేపల్లి గేటు వద్ద యాక్సిడెంట్లు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ తలారి ములకలేడు గ్రామంలోని పోస్టల్ ఉద్యోగి తిప్పేస్వామి నివాసానికి చేరుకుని ఆయనకు మాజీ ఎంపీ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతిని తెలిపారు. తిప్పేస్వామి కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నేను అండగా ఉంటానని మాజీ ఎంపీ తలారి రంగయ్య భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత, గిరిజన, మైనారిటీలపై దాడులను అరికట్టాలి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మ గౌరవం కోసం దేశ వ్యాపిత ఆందోళనలు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ సమితి పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్, సిపిఐ మండల కార్యదర్శి రాముడురాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి చేపట్టిన తదుపరి గత 11ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయి. దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది. అణిచివేత, అంటరానితనం, కుల, మత వివక్షత, హింస పేట్రేగిపోతున్నాయి. ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ కనుసన్నలలో భారత రాజ్యాంగ, లౌకిక, ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. ఈ దాడులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేవేంద్ర, ఎఐటియుసి మండల అధ్యక్ష కార్యదర్శి తలారి సురేష్, ఈశ్వరయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు, ఏఐటీయూసీ నాయకులు మల్లయ్య, సిపిఐ నాయకులు పుల్లయ్య, మధు, చిదంబరం, ఆటో సూరి, గురుమిల్ హమాలీ రమేష్, చిన్నకేశవులు, నాగరాజు, హనుమంతు, ఏఐఎస్ఎఫ్ నాయకులు గిరి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కన్వీనర్ వన్నారెడ్డిని సన్మానించిన తెదేపా నాయకులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ తెలుగుదేశం పార్టీ మండల నూతన కన్వీనర్ గా బాధ్యతలు తీసుకున్న యర్రగుంట అక్కిరెడ్డి గారి వన్నారెడ్డిని, మరియు కనేకల్ మండలం మాజీ కన్వీనర్ కలేకుర్తి సుదర్శన్ ని బ్రహ్మసముద్రం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ వన్నారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరియు రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు కాలువ శ్రీనివాసులు నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పచెప్పినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

### చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని శ్రీ చిక్కనేశ్వర వడియారు చెరువు సంఘం అధ్యక్షులు వీటి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సమిష్టిగా పీఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు మంజూరు కార్యక్రమం కోసం రాయదుర్గం నియోజకవర్గం పరిధిలోని 38508మంది రైతులకు 28.958 కోట్ల రూపాయల నిధులను రైతులకు జమ చేయు కార్యక్రమం కనేకల్లు మండలం కేంద్రంలో మధ్యాహ్నం 2.30 గంటలకు కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమమునకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు హాజరుకానున్నారు. కావున మండలంలోని రైతు చేయాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి జగదీష్ బాబు, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజు, మాజీ ఎంపీపీ కావిటు మాబు, వెంకటేష్ చౌదరి, నాగరాజు, లాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.







## తుల్జాపూర్ స్వప్న ఆధ్వర్యంలో

# కార్తీక వనభోజనాలు..

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** నగరంలోని స్థానిక జిఆర్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నాడు రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో వీరశైవ లింగాయతులకు కార్తీక వనభోజన కార్య క్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, తెదేపా జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, ఉరవకొండ గవి మఠ సంస్థానం ఉత్తరాధికారి డా.కరిబసవ రాజేంద్రమహాస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరశైవులందరూ తమ కుటుంబ సభ్యులందరితో ఒక చోట కలిసి ఈ కార్తీక వనభోజన వేడుకలు జరుపుకోవడం కనువిందుగా వుందన్నారు. అనంతరం గవిమఠం ఉత్తరాధికారి తమ ఆధ్యాత్మిక ప్రసంగాన్ని భక్తులందరికీ చక్కగా వివరించారు. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న మాట్లాడుతూ.. వీరశైవ లింగాయతుల సంక్షేమానికి అభివృద్ధికి తాను కృషి చేస్తానని, జిల్లా నలుమూలల నుంచి కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారుల నృత్య ప్రదర్శన, వీణ వాయిద్య ప్రదర్శన, పలు సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బుర పరచాయి. నృత్య కళాకారులకు, చిన్నారులకు, వీరశైవ లింగాయత్ పెద్దలకు చైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న జ్ఞాపికలు అందజేశారు. మధ్యాహ్నం విందు భోజనంతో కార్యక్రమం ముగిసింది. వీరశైవ ఆత్మీయ కలయిక వనభోజన కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ జిల్లా అధ్యక్షులు ఎం.జి.రాజు, సతీష్, తాడిమర్రి బసవరాజు, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు జిల్లాలోని ఉరవకొండ, కళ్యాణదుర్గం, అనంతపురం అర్బన్, రూరల్ పరిధిలోని ఆకుతోటపల్లి, తాడిచెర్ల పలు ప్రాంతాలకు చెందిన వీరశైవులు, జంగమ సంక్షేమ సభ్యులు పాల్గొన్నారు.

## 72వ అఖిల భారత సహకార వారోత్సవాలకు హాజరైన సింగల్ విండో అధ్యక్షుడు పి బాబయ్య



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు సింగల్ విండో అధ్యక్షులు పి బాబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు, బి ఆదినారాయణ, బి రామాంజనేయులు, సహకార అధికారి కే శ్రీనివాసులు, సిఈఓ ముత్యాలప్ప, ఆ కార్యాలయ సిబ్బంది మరియు టిడిపి నాయకులు డీలర్ రామాంజనేయులు, డీలర్ వరప్రసాద్, ఉప్పర సతీష్ కుమార్, బోయ ముత్యాలు, శ్రీనివాసులు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి

### కన్వీనర్ పాటీల్ బ్రహ్మానంద రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కోటి సంతకాల సేకరణ నిర్వహిస్తున్నట్లు మరియు మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ పని ఉపసంహరించుకోవాలని కనేకల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి అన్నారు. కనేకల్ మండలం పరిధిలోని ఎన్ హనుమాపురం గ్రామం నందు రాయదుర్గం సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవింద రెడ్డి ఆదేశాలు మేరకు కోటి సంతకాలు మరియు రచ్చబండ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజలకు ఎన్నో పథకాలన్న ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన మధ్యతరగతి ప్రజలకు అండగా నిలిచిందన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి తెలుగుదేశం పార్టీ ప్రజాప్రయోజనాలను గాలికి వదిలి ప్రభుత్వ కాలేజీలను ప్రైవేటుపరం చేయడానికి పూనుకుంది, దీనిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారంపల్లి మారెన్న, వైసీపీ రైతు విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు ఆలేరి రాజగోపాల్ రెడ్డి, బీసీ విభాగా జిల్లా ఉపాధ్యక్షులు హల్లి నాగరాజు, మాజీ రూరల్ బ్యాంకు అధ్యక్షులు సీనియర్ నాయకులు తిమ్మప్ప చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పరీక్షలు



**కనేకలు, మేజర్ న్యూస్ :** జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం అద్వర్యం లో నిర్వహిస్తున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కణేకల్ గ్రంథాలయ అధికారి మల్లికార్జున అద్వర్యంలో స్థానిక జెడ్ పి హెచ్ బాలికల పాఠశాల నందు వ్యాసరచన మరియు చిత్రలేఖనం పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు ఈ రకమైన వ్యాస పోటీలు నిర్వహించడం ద్వారా వాళ్లలో పోటీతత్వం పెరుగుతుందని, బాల్యదశ నుండే ఇటువంటి పోటీలలో పాల్గొనేటట్లు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కూడా ప్రోత్సహించాలని తెలియజేశారు. అలాగే డ్రాయింగ్ అనేది చేతి - కంటి సమన్వయం, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచన మెరుగుపరచడంలో ఉపయోగపడుతుందని తెలియజేశారు. అలాగే ఎలిమెంటరీ పాఠశాల నందు విద్యార్థిని విద్యార్థులకి ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి డి మల్లికార్జున, జెడ్పిహెచ్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రావు, ఉపాధ్యాయులు రమేష్ , నాగమణి, ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాథ్, ఉపాధ్యాయులు శ్రీకాంతం రెడ్డి, ఇనాయతుళ్ళ రమేష్, వాని జెస్ పి హెచ్ బాలికల పాఠశాల మరియు ఎలిమెంటరీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

### ఘన నివాళులర్పించిన వైసిపి ఎస్సి, బీసీ, మైనారిటీ నాయకులు



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురం వైస్సార్సీపీ కార్యాలయం నందు దీపిక వేణురెడ్డి ఆదేశాల మేరకు ఏపీ రాష్ట్ర ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకరయ్య మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం టిడిపి నాయకులు స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయం మీద దాడి చేసి ఫర్నిచర్లు ధ్వంసం చేసి అక్కడున్న భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని ధ్వంసం చేసి రాజ్యాంగ స్ఫూర్తిని రాజ్యాంగాన్ని అవహేళన చేశారన్నారు. రాష్ట్ర మైనారిటీ విభాగం సెక్రటరీ అమానుల్లా వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి జంగం చందు లేపాక్షి మండలం వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి లు మాట్లడుతూ వైసీపీ కార్యాలయం మీద జరిగిన దాడిని ఖండిస్తూ రాష్ట్రమంతా ఈ దాడిని కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా ఖండించడం జరిగిందన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ధ్వంసం చేసిన టిడిపి నాయకులు రాక్షసానందం పొందారన్నారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి క్షీరాభిషేకం చేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జే. వెంకటేష్, శబరీష్, హనుమంతప్ప, నాగభూషణం, మలోజ్, శ్రీనివాసులు, లతీష్ బాబు, శ్రీరాములు, వాల్మీకి వెంకటేష్, హనుమంతు మొదలగు వారు పాల్గొన్నారు.

## పచ్చదనం,పరిశుభ్రత పై సర్పంచులు,ఉపసర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం.



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు ఎంపీడీవో కార్యాలయం నందు గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రభుత్వ అధికారులు పంచాయతీ సెక్రెటరీలు ఒక్కరోజు శిక్ష కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ట్రైనర్లుగాఇప్పేరు గ్రామపంచాయతీ కార్యదర్శి పవన్ కుమారి, ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగదివ్య, మండల ఇంజనీర్ రమణయ్య, ఏపీవో పోలేరయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్దేశించి మాట్లాడుతూ ..ప్రతిగ్రామపంచాయతీపరిధిలోని గ్రామాలలో కూడా పచ్చదనం పరిశుభ్రత పాటించడంలో, గ్రామపంచాయతీ సర్పంచులు, ఉపసర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు కీలకపాత్ర పోషించవలెనని పల్లెలు పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండేటట్లు గ్రామాలలో ఉన్న ప్రజలకు అవగాహన కలిగించవలెనని,ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అలాగే ప్రతి ఇంటింటా మొక్కలు నాటాలని, మన ఇంటి పరిశ్రప్రాంతాలు శుభ్రముగా ఉండేలాగా ప్రజలకు తెలియజేయాలని, ప్రజాప్రతినిధులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామల పంచా యతీ సర్పంచులు, ఉప సర్పంచ్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..

## ప్రైవేటీకరణ చేయరాదంటూ సంతకాల సేకరణ



**లేపాక్షి మేజర్ న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయరాదంటూ లేపాక్షి మండల వైసీపీ నాయకులు సంతకాల సేకరణ చేపట్టారు ఈ సందర్భంగా వారు ప్రజలతో మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే ప్రజలకు వైద్యం అందకుండా పోతుందని కావున ప్రైవేటీకరణ చేయరాదంటూ కోటి సంతకాల సేకరణ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నామని కన్వీనర్ నిసార్ , వైస్ ఎంపీపీ అంజినరెడ్డి పేర్కొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వరుడికి లక్ష బిల్వార్చన

**తాడిపత్రి, మేజర్ న్యూస్:** పట్టణంలోని పెన్నానది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో కార్తీక మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుగ్గ రామలింగేశ్వర స్వామికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధల నడుమ అభిషేకాలు నిర్వహించిన అనంతరం లక్ష బిల్వార్చన చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారి ని దర్శించుకుంటున్నారు.



# జనగణనలో కుల గణన చేపట్టాలి

## తహసీల్దార్‌కు వినతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** సామాజిక న్యాయం ఆత్మగౌరవం కోసం దళిత ,గిరిజన, మైనార్టీలపై దాడులను ఖండిస్తూ జనగణనలో కుల గణన చేపట్టాలని కోరుతూ మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమందేపల్లి మండల ఉప తహసీల్దార్ రెడ్డి శేఖర్ కి వినతి పత్రం అందజేశారు. దేశంలో సామాజిక న్యాయం, సమానత్వ సాధన, ఆత్మగౌరవం కోసం దేశవ్యాప్త ఆందోళన చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి ఇవ్వడం జరిగిందని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంను చేపట్టి 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల పై దాడులు మితిమీరిపోతున్నాయి. దేశంలో మతోన్మాద పాలన సాగుతుంది అణిచి వేత, అంటిరానితనం, కులమత, వివక్షత హింస పెట్రేగిపోతు న్నాయి. ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ కను సన్నలలో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల సామాజిక న్యాయం, సమానత్వం ఎక్కడ అమలు కాలేదన్నారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో 2023 నివేదిక ప్రకారం షెడ్యూల్ కులాలు ఎస్సీ వారిపై జరిగిన నేరాలకు 57,789 కేసులు, షెడ్యూల్ తెగలు ఎస్టీ వారి పైన జరిగిన నేరాలకు 12,960 కేసులు నమోదుకాగా గా మహిళలపై 4, 48 లక్షలు నేరాలు నమోదవడం విచారకరం. ఈ ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళన కరణం ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పై సనాతవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్ర మే మోడీ పాలనలో ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు రక్షణ ప్రశ్నార్థకమైంది. అనగారిన వర్గాల హక్కుల హరించబడుతున్నాయి ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులు, హత్యలకు తెగబడుతున్నారు. గిరిజనుల పట్టు కొట్టేలా అడవి బిడ్డల హక్కులను హరించే లా అడవులను సహజ వనరులను కార్పెట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకుల కుట్ర కుయుక్తులు పడుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిమించుతాయి. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుక బడిన కులాలు ఉన్నాయి గత స్థానిక సంస్థల్లో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ,బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీ రెండు బిల్లులు ఆమోదించింది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో కూడా జనగణలో కులగన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి, ఎస్ చాంద్ బాషా, అంజనమ్మ, చేనేత కార్మిక సంఘం నాయకులు షీలా, నారాయణ స్వామి, గంగరాజు, శ్రీకాంత్, చంద్రశేఖర్, బాబా జాన్, మహిళా నాయకురాలు, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ వింగ్ సెక్రటరీకి

# ఘన సన్మానం



**గాండ్లపెంట, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీ గా నియమితులైన పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో మండల కన్వీనర్ గా పార్టీ కోసం కష్టపడి పని చేసి, పార్టీ బలోపేతం కొరకు నిరంతరం ముందుండి పార్టీని నడిపించిన నాయకుడు పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అని, ఆయన సేవలను గుర్తించిన పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి, కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బి.ఎస్ మక్బుల్, పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కి రాష్ట్ర పంచాయతీరాజ్ వింగ్ సెక్రటరీగా నియమించబడడం హర్షించదగ్గ విషయమని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు నాయకుడికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నడానికి ఇది నిదర్శనమని, అనంతరం నూతనంగా పంచాయతీ రాజ్ వింగ్ సెక్రటరీగా నియమించబడిన పోరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని మండల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, వైస్ కన్వీనర్లు వై.వి శంకర్ నాయుడు, ఎస్ .ఖాజావలి, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి జక్కల లక్ష్మీ నరసింహ గౌడ్, జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ అలీ, ఎంపీటీసీ ఇక్బాల్, మాజీ ఎంపీపీ తాతం జగన్మోహన్, మండల యూత్ కన్వీనర్లు రవిచంద్రారెడ్డి, అత్తర్ ఆసిఫ్ ,లింగాల లోకేశ్వర్ రెడ్డి, ఎం తిమ్మప్ప నాయక్ , ఆంజనేయులు నాయక్, రామాంజనేయులు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న దాడులు అరికట్టాలి

**తలుపుల, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీలపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని, ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుందంటూ.. దాడులకు పాల్పడిన వారిని కఠినంగా డిమాండ్ చేస్తూ మంగళవారం తలుపుల తహశీల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ నాయ కులు ధర్నా నిర్వ హించారు. అనంతరం తహశీల్దార్ రెడ్డి శేఖర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీల పైన దాడులు జరుగుతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు స్పందించి వాటిని అరికట్టాల్సిన అవసరము ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వేడి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి అంజన్ బాబు, సిపిఐ మండల కార్యదర్శి జిగిలి ఈశ్వరయ్య, సిద్దయ్య, హస్సాన్, ఎల్వి రమణ అశోక్ ,హరి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ టీచర్లకు ఇన్ సర్వీస్ బి.ఈడీ/ బి.పిఈడి కోర్సులు చేయడానికి అనుమతించండి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఎస్సీ ఎస్టీ టీచర్లకు జీవో నెంబర్ 342 ప్రకారం ఇన్ సర్వీసులో బి.ఈడి/బీ.పీఈడీ కోర్సులు చేయడానికి అనుమతించాలని మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు రమేష్ నగర అధ్యక్షులు నాగభూషణం కోరారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ ఎస్టీ టీచర్లు ఇప్పటికే అనంతపురం



జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయానికి సమర్పించిన అప్లికేషన్లను రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు తిరస్కరించారు. ఇలాంటి తిరస్కరణకు గురైన అభ్యర్థులు రాష్ట్ర వ్యాప్తంగా 70 మంది ఉండగా, అందులో అనంతపురం జిల్లాకు చెందిన వారు 10 మంది ఉన్నారు. ఈ అభ్యర్థులు బీఈడీ, బి. పిఈడి ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే ముందే జిల్లా విద్యాశాఖతో ముందస్తు అనుమతి తీసుకోవాలని నిబంధన ఉన్నట్లు అభ్యర్థులకు తెలియని కారణంగా, గతంలో ఎన్నడూ ఈ విధానాన్ని విద్యాశాఖ పక్కాగా అమలు చేయని కారణంగా ఎస్సీ ఎస్టీ టీచర్లు ఆ నిబంధనను అనుసరించి ముందస్తు అనుమతి పొందలేక పోయారు. ఇప్పుడు ఈ కారణాన్ని చూపెట్టి ఎస్సీ ఎస్టీ టీచర్ల పదోన్నతులకు అవసరమయ్యే కోర్సులను చేయడానికి అనుమతి నిరాకరించడం వల్ల అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారన్నారు. అందువల్ల దయచేసి ఎస్సీ ఎస్టీ టీచర్ల ప్రయోజనాల కోసం, వారి పదోన్నతికి అవసరమైన ఉన్నత విద్యార్హతలు సాధించుకోవడం కోసం ఇన్ సర్వీస్ ఎస్సీ ఎస్టీ టీచర్లకు బి.ఈడి/ బి.పిఈడి కోర్సులు చేయడానికి అనుమతించాలని విజ్ఞప్తి చేశారు.

## పార్టీ ఆదేశాల మేరకు ప్రజలకు సేవలందిస్తా

### బండి మల్లికార్జున



**ముదిగుబ్బ,మేజర్ న్యూస్:** క్షేత్రస్థాయి నుండి పార్టీ పటిష్టతకు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి పథకాలను ప్రజలను చేరవేయడానికి, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలుపుకునేలా అందరి సహకారంతో కృషి చేస్తానని మలక వేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎంపికైన బండి మల్లికార్జున తెలిపారు. పార్టీ అధిష్టానం ఆదేశాలు, ధర్మవరం ఇంచార్జ్ ప రిటాల శ్రీరామ్ సూచనల మేరకు మంగళవారం మలక వేమల పంచాయతీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా బండి మల్లికార్జున, ఉపాధ్యక్షుడిగా రంగ నాయకులు, కోశాధికారిగా బండారు నవీన్, జనరల్ సెక్రెటరీగా అశోక్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా మాదాసు, హేమంత్ కుమార్, అబ్దుల్ రషీద్, సుధాకర్, సెక్రటరీ లుగా మణికంఠ రెడ్డి, బండి నాగరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ ఆదేశాలను సకాలంలో నెరవేరుస్తూ పార్టీ అభివృద్ధికి పటిష్టతకు కృషి చేయాలని నూతన కమిటీకి పరిటాల శ్రీరామ్ సూచించారు.

## పదోన్నతి పొందిన ఆర్టీసీ సూపర్డెంట్‌కు ఘన సన్మానం



**హిందూపురం మేజర్ న్యూస్:–** హిందూపురం డిపోకు పదోన్నతిపై సూపరిండెంట్ గా విచ్చేసిన షౌకత్ అలీ ని హిందూపురం డిపో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువా బొకేలతో సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి .రాజా రెడ్డి , రీజినల్ జాయింట్ సెక్రెటరీ జె . రవికుమార్ డిపో చైర్మన్ జి. కిరణ్ కుమార్ , డిపో అధ్యక్షులు రంగనాథ్ ,డిపో కార్యదర్శి సి. వెంకటేష్ ,గ్యారేజ్ అధ్యక్షులు ఎం .రవీంద్ర , గ్యారేజ్ కార్యదర్శి జి .రాంప్రసాద్ , డిపో ఉపాధ్యక్షులు ఎస్. పి .ఎం. భాష ,డిపో జాయింట్ సెక్రెటరీ బి.జీ. మారుతి పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ కార్మికుల శ్రేయస్సు కోరే ఒక మంచి ఆఫీసర్ హిందూపురం డిపోకు సూపరిండెంట్ గా రావడం డిపోలో పనిచేస్తున్న కండక్టర్లు , డ్రైవర్లు , గ్యారేజ్ సిబ్బంది యొక్క అదృష్టమని కొనియాడారు.

## పందులు అపహరణ పై పోలీసులు ఫిర్యాదు చేసిన బాధితులు

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ గ్రామానికి చెందిన చంద్రశేఖర్, మరో వ్యక్తికి చెందిన 22 పందులను సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకొని వెళ్లారని బాధితులు వాపో యారు. ఇదే విషయాన్ని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు చంద్రశేఖర్ తెలిపారు. తాము జీవనాధారమైన పందుల అపహరిం చడంతో కుటుంబాన్ని పోషించుకునేందుకు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకుందని బాధితుడు వాపోయారు. పోలీసులు న్యాయం చేయాలని వారు కోరారు.

## వివాహ రిసెప్షన్ కు హాజరైన తలసిల రఘురాం, కల్పలత రెడ్డి, డీకే బాబు



**తలుపుల, మేజర్ న్యూస్:** కదిరి పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్ నందు నల్లమాడ వైసీపీ నాయకులు కిట్టు సోదరుడి కుమారుని వివాహ రిసెప్షన్ కి మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు తలసిల రఘురాం, కృష్ణ గుంటూరు టీచర్స్ ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి , వైఎస్ఆర్ సీపీ తలుపుల మండల కన్వీనర్ డీకే బాబు హాజరయ్యారు. వారు నూతన వధూవరులను వారు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లింగాల లోకేశ్వర్ రెడ్డి , వైఎస్సార్సీపీ శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి ప్రణీత్ రెడ్డి, కుర్లీ శివారెడ్డి, మౌలా, హరి, రఫీ, గంగాధర, వెంకట్, శ్రీనాథ్, ప్రజా ప్రతినిధులు, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన సమీర్ ఖాన్



**కదిరి, మేజర్ న్యూస్:** కదిరి పట్టణానికి చెందిన 24వ వార్డు వైసిపి యువ నాయకులు సమీర్ ఖాన్ మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లిలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో కలిశారు. సందర్భంగా మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేశారు. కదిరి పట్టణంలో వైఎస్ఆ ర్సిపి బలోపేతానికి తను చేస్తున్న జగన్మోహన్ రెడ్డికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు.





పుట్టపర్తిలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి మహోత్సవం అంగరంగా వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పలు మంత్రులు, ఎమ్మెల్యేలు మరియు ప్రజలు పాల్గొన్నారు. విశిష్ట అతిథులకు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె. రత్నాకర్ సాదర స్వాగతం పలికారు.









## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ

**మడకశిర,మేజర్ న్యూస్:** శ్రీ సత్యసాయి శతజయంతి వేడుకలలో పాల్గొనేందుకు మంగళవారం పుట్టపర్తి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని పుట్టపర్తి విమానాశ్రయం వద్ద ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సీఎం చంద్రబాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి వారు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.



# దళిత ,గిరిజన, మైనార్టీలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా దళిత, గిరిజన, మైనార్టీలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి . జగదీష్ ధ్వజమెత్తారు. జాతీయ సమితి పిలుపుమేరకు దేశంలో మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలు ఆదివాసీలపై జరుగుతున్న దాడులను ఖండించాలని సోమవారం నగరంలోని టవర్ క్లాక్ సమీపంలోని గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి చేపట్టిన 11 ఏళ్ల కాలంలో దళితులు గిరిజనులు మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయని, దేశంలో మతోన్మాద పాలన సాగుతుందని విమర్శించారు. అణిచివేత అంటరానితనం కుల మత విపక్షత హింస పెట్రేగిపోతున్నాయని, ఆర్ఎస్ఎస్ సంఘ పరివార్ కనుసన్నలలో.. భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారని రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల సామాజిక న్యాయం సమానత్వం పాతర వేస్తున్నారని పేర్కొన్నారు.దేశంలో ఘోరాలు ప్రతి ఏటా పెరగడం ఆందోళనకరమని ,ఇటే వలె భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీహార్ పై సనాతన వారి దాడికి పాల్పడిన ఘటన బాధాకరమన్నారు. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు తెగబడుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయనీ,గత స్థానిక సంస్థల బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారన్నారు. తెలంగాణ ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కుల గణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ, బీసీ వర్గాల కు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించి అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించిందనీ ,ఆంధ్రప్రదేశ్లో కూడా జన గణనలో కులగనన చేపట్టాలని,



బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి పద్మావతి, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రమణ, రాజేష్, కుళ్లాయిస్వామి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాతృ, శిశు మరణాలు జరిగితే

# కఠిన చర్యలు తప్పవు

### డా.ఈ.బి.దేవి డీ యం ఎచ్ ఓ



**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 18:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన అక్టోబర్ మాసంలో జిల్లాలో జరిగిన శిశు మరణాలు మరియు మాతృమరణము లు జరగడానికి గల కారణాలను ఆ ప్రాంత డాక్టర్స్ మరియు సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానంగా డి హీరేహాల్ కురుబ కాలనీ కి చెందిన షేక్ తస్లీమా భాను, గాడే హెూతూరు బి సి కాలనీకి చెందిన యాదవుల కవితా ల మాతృ మరణాల గురించి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు ,శిశుమరణాలు నివారించాలని లేని పక్షంలో అందుకు కారకులను గుర్తించి తగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ముఖ్యంగా మాతృ మరణాల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు, గుంతకల్ ఏరియా ఆసుపత్రిలో జరిగిన మాతృ మరణము కు సంబంధించి డి సి ఎచ్ యస్ ద్వారా స్టాఫ్ నర్స్ కు,మెటర్నిటీ అసిస్టెంట్ కు మెమో ఇవ్వాలని సూచించారు,ముఖ్యంగా ప్రమాదకార లక్షణాలు ఉన్న గర్భిణి స్త్రీలను గుర్తించి ఇప్పటి అప్పుడు వారితో పాటు వారి తల్లిదండ్రులు కు సైతం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారిని పై స్థాయి ఆసుపత్రులకు పంపాలని ఆదేశించారు,అవసరమైతే సచివాలయం మహిళా పోలీస్ సిబ్బంది సహకారం తీసుకోవాలని ఆదేశించారు, అలాగే ప్రతి గర్భిణికి 3 నెలల నుండి 5 మాసాల లోపు పిఫా స్కానింగ్ చేయించాలని తద్వారా పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి చికిత్స అందించాలని లేదా ఎంటీపీ ద్వారా వైద్యం అందించాలని ఆదేశించారు, అలాగే వారిపట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,వారు సుఖప్రసవం కోసం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాద కారణాలు ఉన్న వారిని గుర్తించి చైతన్య పరచడం మన భాధ్యత అన్నారు,ముక్యంగ శిశ మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు మరణానికి ముందు ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా మరణానికి గల కారణాలు తెలుసుకొని మరో సారి అలాంటికారణం తో మరో మరణం జరగకుండా డాక్టర్స్ , సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . అలాగే గర్భిణీ స్త్రీ డెలివరీ తరువాత కూడా అత్యంత జాగ్రత్తగా ఆరు వారాల నుండి ఆరు నెలలు పాటు తగిన జాగ్రతలు తీసుకోవాలని తెలిపారు , మాతృ మరణాలను నివారించడానికి వైద్య శాఖ లో ఉన్న సూపర్వైజరీ సిబ్బంది కూడా తగిన చర్యలు తీసుకోవాలన్నారు, ఐ సి డి యస్. ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి రక్త హీనతతో బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ,ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు.అలాగే రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భం లో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఆశాడే రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రము డాక్టర్స్.వైద్య సిబ్బందికి. గర్భిణీ స్త్రీలకు ,, తల్లి మరియు బిడ్డ కు సంబందించిన ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని ఆదేశించారు . శిశు మరణాలవిషయంలో కూడా తగిన జాగ్రతలు తీసుకోవాలన్న ఏ శిశు వు ఐన నెలలు నిండక పుట్టిన , లేదా తక్కువ బరువుతో పుట్టిన ,శ్వాస తీసుకోవడం లో ఇబ్బంది పడుతున్న , యన్ ఆర్ సి లో చేర్పించి పిల్లల ఆరోగ్యం కాపాడాలన్నారు , మాల్ న్యూట్రిషన్ వల్ల ఏ శిశువు మరణించ కూడదన్నారు. పుట్టిన ప్రతి శిశువుకు గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు బుడ్డి పాలు తాగించడం మంచిది కాదన్నారు. సమావేశంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల ఇంచార్జ్ అధికారి డావిష్ణుమూర్తి, మత్తు మందు నిపుణులుడాక్టర్ నవీన్ కుమార్,చిన్నపిల్లల నిపుణులు డాక్టర్ రవికుమార్, దినకర్, డా సుజాత, టీ సుజాత స్త్రీ వైద్య నిపుణులు డా .నిసార్ బేగం , డి పి యం ఓ శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ నారాయణ స్వామి,పి ఓ యన్ సి డి అండ్ ఆర్ బి ఎస్ కె,డి పి హెచ్ ఎన్ ఓ ప్రమీలా దేవి , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## ముత్యాలమ్మ ఆలయ మరమ్మతులకు ఎంపిటిసి మహబూబ్ బీ ఆర్థిక సహాయం

**కుల మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తున్న ఎంపీటీసీ మహబూబ్ బీ ఎం ఎస్ ఎస్ సేవా సంస్థ తో ఆర్థిక సహాయం**

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 18: అనంతపురం** అర్బన్ రుద్రంపేట ఎస్సీ కాలనీ లో ముత్యాలమ్మ గుడి మరమ్మతులకు ఎంఎస్ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా ముత్యాలమ్మ ఆలయం కమిటీ మెంబర్లకు పదివేల రూపాయలు బ్యాంకు చెక్కును అందజేశారు.

**ఎంపీటీసీ మహబూబ్ బీ మాట్లాడుతూ**

వైయస్సార్సిపి మాజీ శాసనసభ్యుడు అనంత వెంకట్రామిరెడ్డి రుద్రంపేట పంచాయతీ కు అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు ప్రజలందరికీ ఎక్కువగా చేశారు. మసీదులకు, దేవాలయాలకు, ఆయన ఎంతో అభివృద్ధి చేశారు అనంత వెంకటరామిరెడ్డి అభివృద్ధి చేశాడు కాబట్టి ఈరోజు రుద్రంపేటలో మేము ప్రజల వద్దకి వెళ్ళగలుగుతున్నాం, రోడ్లు అయితేనేమి, డ్రైనేజీలు అయితేనేమి, కల్వర్టులు, బ్రిడ్జిలు, కోట్లతో అభివృద్ధి చేశారు కనుక ఆయన స్ఫూర్తితో ఈరోజు రుద్రంపేటలో ప్రజలకు అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాము. అనంత వెంకట్రామిరెడ్డి ఆశీర్వాదంతో ఎల్లప్పుడూ రుద్రంపేట పంచాయతీ ప్రజానీకానికి సేవలు చేస్తామని గర్వంగా తెలియజేస్తున్నాను ఈ మంచి కార్యక్రమంలో ఎమ్మెస్ సేవా సంస్థ అధ్యక్షులు మరియు వైఎస్సార్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కడుపునొప్పి భరించలేక యువకుడు ఆత్మహత్య

**పరిగి మేజర్ న్యూస్:** మండలంలోని పాత్ర గాని పల్లి గ్రామనికి చెందిన గోపి(18) అనే యువకుడు కడుపునొప్పి సమస్యలతో బాధపడుతూ ఉండేవాడు, నేరేడు మను వంక గొల్లపల్లి దగ్గర విష ద్రావణం ఈనెల 10వ తేదీన తాగాడు. 18న మంగళవారం బెంగళూరు కిమ్స్ హాస్పిటల్లో మరణించాడు తండ్రి బోయ మంజునాథ్ పిర్యాదు మేరకు పరిగి జంధర్ శ్రీనివాసులు కేసు నమోదు చేసుకొని క్రైమ్ నెంబర్ ( 154/25 యూ /ఎస్ 194) శవ పరీక్షలు అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు.

## జనగణనలో కులగణన చేపట్టాలి

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున




**రాప్తాడు మేజర్ న్యూస్ :** జన గణనలో కుల గణన చేపట్టాలని , దళిత , గిరిజన, మైనారిటీలపై జరుగుతున్న దాడులను వెంటనే ప్రభుత్వాలు అరికట్టాలని సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి చిరుతల మల్లికార్జున డిమాండ్ చేశారు . మంగళవారం నియోజకవర్గ కేంద్రం రాప్తాడు లో నియోజకవర్గ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో జన గణనలో కుల గణన చేపట్టాలని ఆందోళన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి చిరుతల మల్లికార్జున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలోకి చేపట్టిన తర్వాత గత 11 ఏళ్ల కాలంలో దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలపై దాడులు మితిమీరిపోతున్నాయి. దేశంలో మతోన్మాద పాలన సాగుతోంది.అణచివేత అంటరానితనం కుల మత వివక్షత హింస పెట్రేగిపోతున్నాయి ఆర్.ఎస్.ఎస్,సంఘ పరివార్ కనసన్నులలో భారత రాజ్యాంగ లౌకిక ప్రజాస్వామ్య వ్యతిరేక పాలన సాగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల సామాజిక న్యాయం, సమానత్వం కి పాతర వేస్తున్నారు. ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.రామక్రిష్ణ గవాయి పైన సనాతనవాది దాడికి పాల్పడిన ఘటన ఒక మచ్చుతునక మాత్రమే, మోడీ పాలనలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రక్షణ ప్రశ్నార్థకమైంది. అణగారిన వర్గాల హక్కులు హరించబడుతున్నాయి. ప్రశ్నించే వారిపై మతోన్మాదులు దాడులకు హత్యలకు తెగబడుతున్నారు, గిరిజనుల పొట్ట కొట్టేలా అడవి బిడ్డలు హక్కులను హరించేలా అడవులను సహజ వనరుల కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టేందుకు పాలకులు కుట్రలు కుయుక్తులు పన్నుతున్నారు. ఈ విధానాలు సమాజానికి, దేశానికి అత్యంత ప్రమాదకరంగా పరిణమించాయి. ఈ పరిస్థితులలో భారత రాజ్యాంగం,ప్రజాస్వామ్య హక్కులను హరించే దుష్టశక్తులను తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు లౌకిక వ్యవస్థను కాపాడుకునేందుకు మనమంతా నడుం కట్టాలి. మన రాష్ట్రంలో దాదాపు 143 వెనుకబడిన కులాలు ఉన్నాయి గత స్థానిక సంస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వీళ్ళ సంఖ్యలో స్థానిక సంస్థలకు చెందిన పదవులను బీసీలు కోల్పోయారు. తెలంగాణలో ప్రభుత్వం జనాభా లెక్కల సందర్భంగా కులగణన చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలలో రెండు బిల్లులు ఆమోదించింది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్ లో కూడా జనగణలో కులగణన చేపట్టి కులాల ప్రాతిపాదికన బీసీలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి రామకృష్ణ,సిపిఐ నాయకులు రామకృష్ణ, రవీంద్ర , నరేష్, నగేష్, రాము, ధనుంజయ, రాజు, జి.పి.ఓబులేష్, కందుకూరు నల్లప్ప, ప్రసాద్,అక్కులప్ప,రెడ్డెప్ప, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిపై సమగ్ర సర్వే నిర్వహించి

# ప్రజలకు అవగాహన కల్పించండి

### - లెప్రసీ వైద్యాధికారి జయలక్ష్మి

**రాప్తాడు మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధిపై సమగ్ర సర్వే నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించండి అని జిల్లా లెప్రసీ వైద్యాధికారి జయలక్ష్మి ప్రాథమిక వైద్య సిబ్బందికి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో జిల్లా లెప్రసీ అధికారి జయలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యాధికారి శివకృష్ణ కుష్టు వ్యాధిపై సమగ్ర సర్వే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా లెప్రసీ అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు సర్వే కార్యక్రమం జరుగుతున్నదని వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు గ్రామాల్లోని ఇంటింటికి తిరిగి కుష్టు వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించి సర్వే చేపట్టాలని వైద్య సిబ్బందికి అన్ని సూచించారు . ఇంటి కి వెళ్లినపుడు ఇంట్లో వారందరికీ స్పర్శ లేని రాగి రంగు మచ్చ లు ఉన్నాయా,కాళ్ళు చేతులు కండరాలతో బలహీనత కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడం, చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, కళ్ళు పూర్తిగా మూసుకోలేక పోవడం వంటి ప్రశ్నలు అడిగి అనుమానంగాఉన్న వ్యక్తుల వివరాలను సేకరించాలని ప్రతిరోజు ఆశా కార్యకర్త 20 ఇల్లు సర్వే చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో బీపీఎమ్ఓ రామదాసు ,సిహెచ్ఓ శివప్రసాద్ , అరుణ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

### కులాలు అహేతుకం మతాలు నిషిద్ధం



**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక కొత్తచెరువు 1 కమిటీ" సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం కొత్తచెరువు మండలంలోని తలమర్ల గ్రామంలోలి త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్ధాంత జ్ఞాన గ్రంథాల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది., ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలి అనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నాము అని , మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని – జీవాత్మ, ఆత్మ, పరమాత్మల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో లిత్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక – కొత్తచెరువు1 కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు కె.శాంతి, పద్మావతి, కల్పన, రెడ్డెమ్మ, పద్మ, ప్రభావతి, సునీత, విజయలక్ష్మి, లలిత , సుగుణలు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలు అంటే లెక్కే లేదు

### మారని అధికారుల తీరు
### తీరు మారని శానిటేషన్ వ్యవహారం
### బయో మెడికల్ వేస్ట్ ఇష్టానుసారంగా నిర్వహణ





**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 18:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రజల ప్రాణాలు అంటే ఏమాత్రం లెక్కనే లేదంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంతట ఎక్కడి చెత్త అక్కడ వేసి నూతనంగా కాంట్రాక్ట్ దక్కించుకున్న వారు ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్న ఏమాత్రం నోరు మెదపని అధికార యంత్రాంగం వ్యవహారం సర్వత్ర విమర్శలకు తావిస్తోంది. వారి మౌనానికి ప్రధాన కారణం సదరు కాంట్రాక్టర్ అందించిన మామూళ్ల మత్తు దిగే వరకు వారు ఎలాంటి చర్యలకు పాల్పడరని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అంటేనే అపరిశుభ్రత దుర్వాసన వెదజల్లుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలోని ఆయా వార్డులలో కనీసం ఎక్కడి చెత్త అక్కడ వేయడంతో రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సంబంధిత సిబ్బంది కూడా వారికి సూచనలు చేసిన ఏమాత్రం పట్టించుకోకుండా ఎక్కడికక్కడ చెత్తను వదిలేసి వెళుతున్నారు.

**మారని అధికారుల తీరు**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో నెలకొని ఉన్న అపరిశుభ్రతకు ప్రధాన కారణం శానిటేషన్ వ్యవహారమైన అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఇటీవల నేటి దినపత్రిక సూర్య పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం అనే శీర్షిక తో ప్రత్యేక కథనాన్ని వెలువరించింది. ఇందులో భాగంగా బయో మెడికల్ వేస్ట్ పూర్తిగా ఎలాంటి వేరు చేయకుండా అన్ని ఒకే రకంగా వేస్తూ పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని హెచ్చరికలను వివరించారు కానీ ఏ మాత్రం బాధ్యత లేని సదరు అధికారులు శానిటేషన్ వారు చేస్తున్న వ్యవహారానికి అడుగులకు మడుగులు ఒత్తుతో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కేవలం తమ అధికారాన్ని పెత్తనాలను చలాయించేందుకు తప్ప పేద ప్రజల ప్రాణాలకు ఏమాత్రం భరోసా కల్పించలేని దౌర్భాగ్యమైన పరిస్థితి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నెలకొంది. ఈ సందర్భంగా ఇప్పటికైనా తమ మొద్దు నిద్రను వీడి ప్రజలకు ఉపయోగపడని అంటూ కోరుతున్నారు.




## నాడు జర్నలిస్టులకు బీమా సౌకర్యాన్ని కల్పించాడు

- నేడు ఆ ఉదారత ను జర్నలిస్టులు చాటుకున్నారు..
- రెడ్డి జేఏసీ అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డికి జర్నలిస్టుల ఘన సన్మానం

**హిందూపురం మేజర్ న్యూస్:–** సమాజంలో నాలుగో స్తంభంగా కొనియాడ పడుతున్న జర్నలిస్టు రంగానికి ఏదో రకంగా సేవ చేయాలని రెడ్డి జేఏసీ అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి ముందుకు వచ్చారు. ఆయన గతంలో దాదాపు 70 మంది జర్నలిస్టులకు సొంత ఖర్చులు వెచ్చించి పోస్టల్ బీమా ఏర్పాటు చేయించారు. ఇందులో భాగంగానే ఇటీవల ఒక జర్నలిస్ట్ అల్లీపిరా ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. దీంతో అప్పట్లో వెంకటేష్ రెడ్డి చేపిచ్చిన పోస్టల్ బీమా జర్నలిస్టుకు ఎంతగానో ఉపయోగపడింది. దీంతో పోస్టల్ బీమా సంస్థ యాజమాన్యం అతనికి బీమా సౌకర్యం ఎమ్మెల్యే బాలయ్య చేతుల మీదుగా అందించారు. దీంతో జర్నలిస్టులందరూ అప్పట్లో వెంకటేష్ రెడ్డి ముందుకు వచ్చి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించడం పట్ల ఈరోజు జర్నలిస్టుకి ఎంతగానో ఉపయోగపడిందని దీన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన చేసిన సేవకు గాను మంగళవారం ప్రెస్ క్లబ్లో జర్నలిస్ట్ లు ఘనంగా ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఎల్లప్పుడూ తన వంతు సాయం చేయడంలో ముందుంటానని జర్నలిస్టులు బాగుంటే సమాజం బాగుంటుందని ఆయన సమావేశంలో ప్రస్తావించారు.

### బండ్లమూడిలో మాదిగలపై దాడి
## నిందితులను కఠినంగా శిక్షించాలి

-ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోయిలదిన్నె చలపతి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామంలో మాదిగలపై దాడులకు పాల్పడిన అగ్రవర్ణాల నిందితులను కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోయిలదీన్నె చలపతి, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రామన్నలు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బండ్లమూడి గ్రామంలో మాదిగ కులానికి చెందిన మాదిగ ఏసుదాసు కుటుంబ సభ్యులపై అత్యంత పాశవికంగా రాడ్లు, కర్రలు, వేటకొడవళ్లతో అగ్రవర్ణాల వ్యక్తులు దాడి చేస్తే... పోలీసులు హత్యాయత్నం కేసు 109 బి.ఎన్.ఎస్ కేసును నమోదు చేయకుండా కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి అన్నివిధాలా నష్టపోయిన బాధితులకు అండగా నిలబడి న్యాయం చేయవలసిన పోలీసులు... ముద్దాయిలైన అగ్రవర్ణాల వారికి కొమ్ము కాస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్నారనీ విమర్శించారు. బండ్లమూడి బాధితులకు న్యాయం చేయాలని.. ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగసంజయ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కె. ఎస్ జవహర్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన వెంటనే స్పందించి... ప్రకాశం జిల్లా ఎస్పీతో ఫోన్లో మాట్లాడి... ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు చేసి.. బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారన్నారు. బాధితులకు సత్వర న్యాయ చేయకపోతే.. ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేపడతామని వారు హెచ్చరించారు.

## సీనియర్ జర్నలిస్టు జాకబ్ మృతి

### పలువురు పాత్రికేయులు సంతాపం

**హిందూపురం మేజర్ న్యూస్:–** జర్నలిజంలో గత 40 ఏళ్లుగా పనిచేసిన సీనియర్ జర్నలిస్ట్ జాకప్ మృతి పట్ల పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఓడిసి కి చెందిన జాకప్ ఈనాడు దినపత్రిక తో పాటు పలు పత్రికలలో జర్నలిస్టుగా పనిచేశారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు హిందూపురం నియోజకవర్గంలో 1983లో ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి ప్రముఖ జర్నలిస్ట్ జాకప్ చేదోడు వాదోడుగా ఉంటూ తనదైన శైలిలో జర్నలిజం వృత్తిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు చాటుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరువేయడం లో పత్రిక రంగంలో ప్రత్యేకమైన ముద్ర జాకబ్ వేసుకున్నారు. పత్రికా రంగంలో దాదాపు 40 ఏళ్లుగా కొనసాగారు జాకబ్. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి అనంతరం జిల్లా జర్నలిస్టులు జాకబ్ మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు. నేటి సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల దుష్ట జర్నలిజం ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న



సీనియర్ జర్నలిస్టు జాకప్ ఆలోచన విధానాలు ఎంతోమంది కి ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మృతి పట్ల ఉమ్మడి అనంతపురం జిల్లా జర్నలిస్టులు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఓబుల దేవర చెరువులో తన నివాసం వద్ద జాకబ్ మృతదేహం వద్ద పుష్పగుచ్చాలు వేసే ఆయన సేవలను తెలుసుకొని కన్నీటి పరవంతమయ్యారు.

## గోల్డ్ చైన్ అపహరించుకుపోయిన గుర్తుతెలియని వ్యక్తులు

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండలంలోని పైడేటి గ్రామానికి చెందిన సుజాత (66) ఇంటి ముందర నిలబడుకొని ఉన్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రెండు తులాలు చైన్ లాక్కొని వెళ్లిపోయారని పరిగి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ వెంకటేశ్వర్లు విచారణ చేస్తున్నామని తెలిపారు.

## టిడిపి మండల కన్వీనర్ కు ఘన సన్మానం



**గుడిబండ, మేజర్ న్యూస్:** ఇటీవల ప్రమాణస్వీకారం చేసిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్పును సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప,డైరెక్టర్ ప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసప్ప మాట్లాడుతూ, మండలంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న, లాయర్ శివకుమార్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరవై మేకలను ఎత్తుకెళ్లిన దుండగులు



**పరిగి మేజర్ న్యూస్ :** పరిగి మండలం సుబ్బరాయన పల్లి గ్రామంలోని రైతు సంజీవప్ప కు చెందిన 20 మేకలను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసి ఎత్తుకు వెళ్లారు. సంజీవప్ప రాత్రి చలి ఎక్కువగా ఉండడంతో కుటుంబ సభ్యులతో సహా ఇంటి లోపల నిద్రిస్తుండగా ఈ సంఘటన జరిగినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మేకలు మేపుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ఉన్నానని సుమారు రెండు లక్షల రూపాయల విలువచేసే మేకలు చోరీకి గురికావడంతో జీవనోపాధిఈ కోల్పోయినట్లు ఆయన బోరును వినిపించారు రాత్రి సమీపంలోనే లక్ష దీపోత్సవ కార్యక్రమం తో పాటు భజన కార్యక్రమం కూడా నిర్వహించారు. మంగళవారం పరిగి స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ బాలరాజు సంఘటన స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## బాలయ్య కు చిత్రపటం బహూకరించిన తలపుల భార్గవ్

**హిందూపురం మేజర్ న్యూస్:–** ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ కు ఆయన అభిమాని,పట్టణ టిడిపి యూత్ ప్రెసిడెంట్ తలుపుల భార్గవ్ ప్రముఖ చిత్ర కళాకారులతో తీర్చిదిద్దిన బాలయ్య ముఖ చిత్రంతో కూడుకున్న చిత్రపటం బహుకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా 3 రోజులు పాటు నియోజకవర్గం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ ను తలుపుల భార్గవ్ తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి శాలవాలతో సత్కరించి తన చిత్రపటం అందజేసి అభినందించారు. అదేవిధంగా బాలయ్య భార్గవ్ అభిమానాన్ని ప్రశంసించారు. చిత్రపటం అద్భుతం గా ఉంది నా పై నీకున్న అభిమానం ఎన్నటికీ మరవనని ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు.

## పెద్దకోట్ల గ్రామంలో కుష్టు వ్యాధి సర్వే ప్రారంభం



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడంలో భాగంగా, మండల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పెద్దకోట్ల గ్రామంలో మంగళవారం ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక సర్వేను ప్రారంభించారు. ఈ సర్వేలో భాగంగా ఇంటింటికీ తిరిగి ప్రజల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామంలో సర్వే చేపట్టిన ఏఎన్ఎం రమాదేవి మరియు ఆశా కార్యకర్త అనూష మాట్లాడుతూ... కుష్టు వ్యాధి లక్షణాలను ముందుగా గుర్తించి, వ్యాధి తీవ్రత పెరగకుండా నివారించేందుకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ నెల 30వ తేదీ వరకు ఈ సర్వే గ్రామంలో కొనసాగుతుందని, గ్రామస్తులు తప్పనిసరిగా ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని వారు కోరారు. కుష్టు వ్యాధి వల్ల చర్మంపై ఏర్పడే రంగు మారిన మచ్చలు, స్పర్శ లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని, కుష్టు వ్యాధిని తొలి దశలో గుర్తిస్తే మందులతో పూర్తిగా నయం చేయవచ్చని వారు వివరించారు. ఈ సర్వే కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాంకుమార్, ఏఎన్ఎం రమాదేవి, ఆశా కార్యకర్త అనూష తో పాటు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. వ్యాధి నివారణకు సంబంధించిన వివరాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను సిబ్బంది గ్రామస్తులకు తెలియజేశారు.

# ఆసుపత్రిలో కుక్కలతో సహవాసం

## పట్టించుకోని అధికార యంత్రాంగం
## భయం భయంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు
## సానిటరీ ఇన్స్పెక్టర్ ఆసుపత్రికి లేరా..
## ఆ ఉన్నతాధికారి శానిటరీ ఇన్స్పెక్టర్





**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 18:** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కుక్కలకు కేంద్ర బిందువుగా మారింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని గైనిక్ ప్రధాన విభాగం తో పాటు ఎం.ఆర్.ఐ స్కానింగ్ విభాగం లో కుక్కలు యదేచ్ఛగా తిరుగుతున్నాయి. గైనిక్ విభాగంలోని హెచ్ ఓ డి కార్యాలయంలో ఏకంగా తన స్థావరాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కనీస బాధ్యతలను పూర్తిగా విస్మరించిన అధికార యంత్రాంగం వ్యవహారంతో ఆసుపత్రికి వచ్చే రోజులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇదేమి చోద్యం అని వారి తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎం.ఆర్.ఐ స్కానింగ్ కు రోజుకు వందల సంఖ్యలో రోగులు వస్తున్నారు. కుక్కల బెడద అధికమవడంతో వారి వారి బాధలు వర్ణనాతీతంగా మారాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సంబంధించిన సానిటరీ ఇన్స్పెక్టర్కు బదులుగా ఉన్నతాధికారి కనుసన్నలలో ఇతరులు అనధికారికంగా విధులు నిర్వహిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆసుపత్రిలో జరుగుతున్న దౌర్భాగ్యమైన పనులకు కారకులు వారేనంటూ తీవ్ర విమర్శలు వెలువెత్తుతున్నాయి.

# అది ఎంపీడీఓ కార్యాలయమా? పార్టీ కార్యాలయమా?

## విడివిడి ప్రకటనల్లో బీఎస్పీ , కాంగ్రెస్ నేతల ఆరోపణలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పార్టీలకు, కులమతాలకు అతీతంగా ప్రజలందరికీ సమానంగా సేవలు అందించాల్సిన అధికారులు ప్రభుత్వ కార్యాలయంలో ఓ పార్టీకి చెందిన మండల నాయకుడిని సన్మానించి, అతడి సేవలో తరించడం ఏంటని? అది ఎంపీడీఓ కార్యాలయమా? లేక టీడీపీ కార్యాలయమా? అంటూ బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన వేరు వేరు మీడియా ప్రకటనల్లో అధికారుల పై ఆరోపణలు గుప్పించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడు కాదు, ప్రభుత్వం తరపున నామినేటెడ్ పదవులకు ఎన్నుకోబడిన నాయకుడు కాదు, కేవలం డి.హీరేహాళ్ మండల టీడీపీ కన్వీనర్ అంతే. ఓ రాజకీయ పార్టీకి చెందిన నాయకుడిని అధికారులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి సన్మానించి మండల కన్వీనర్ గా ఉన్న మోహన్ రెడ్డిని సామంతరాజులా శాలువాలు కప్పి పట్టాభిషేకం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు ఎలాంటి సందేశం ఇవ్వాలని మండల పరిషత్ అధికారులు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడ్డారన్నారు. అలా అయితే మిగిలిన పార్టీలకు చెందిన వ్యక్తులు కూడా రాష్ట్ర స్థాయిలో కూడా పదవులు పొందారని, అన్ని పార్టీలు సమానమైతే వారిని ఎందుకు సన్మానించడం లేదని నిలదీశారు. మీకు జీతభత్యాలు ఒక పార్టీ నాయకులు మాత్రమే ఇస్తున్నారా? లేక ప్రజా సొమ్ము ద్వారా జీతాలు ఇస్తున్నారా? అనే విషయం అధికారులు గ్రహించాలన్నారు.





రాజ్యాంగానికి విరుద్ధంగా డి.హీరేహాళ్ మండల పరిషత్ అధికారులు మాత్రమే ప్రత్యేక రాజ్యాంగాన్ని లిఖిస్తున్నారా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులై ఉండి రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తారా అని మండిపడ్డారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ సన్మాన కార్యక్రమం పై వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల క్లిప్పింగులు, ఫోటోలతో పాటు, జిల్లా పరిషత్ సీఈఓ కు పిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే దేశ, రాష్ట్ర మానవ హక్కుల సంఘానికి పిర్యాదు చేయనున్నట్లు వారు హెచ్చరించారు.

# ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ




**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** తిరుపతి నగరంలో డిసెంబర్ 12,13,14వ తేదీలలో జరగనున్న ఎస్ఎఫ్ఐ 25 రాష్ట్ర మహాసభల పోస్టర్లను మంగళవారం పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, బాబ్జాన్ ఇతర నాయకులు ఆవిష్కరించారు. మాట్లాడుతూ మూడు రోజులు పాటు తిరుపతి నగరంలో మహాసభలు నిర్వహిస్తున్నామని, 12న ర్యాలీ భారీ బహిరంగ సభను ముంగిరా మైదానంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకుల హాజరవుతారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా నేటికీ విద్యార్థుల సమస్యలు పరిష్కారం కాలేదని బకాయిలు ఉన్న ఫీజు రీయింబర్స్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని తెలిపారు. సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని మెస్ ఛార్జీలు పెంచాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మెడికల్ కాలేజీల సీట్ల అమ్మకానికి వ్యతిరేకించి నేడు అధికారంలోకి వచ్చాక అవే మెడికల్ కాలేజీలను 100శాతం ప్రైవేటు వ్యక్తులకు కారుచౌకగా అమ్మడాన్నివ్యతిరేకించారు. జీవో నెంబర్ 117 రద్దుచేసి స్కూల్స్ మూసివేత ఆపుతామని చెప్పి ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు యదేచ్ఛగా స్కూల్స్ ను మూసేస్తున్నారు అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మహాసభల్లో తీర్మానాలు చేసి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించి పనిచేస్తామని తెలియజేశారు. ఈ రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన ప్రతినిధులతో పాటు అఖిలభారత నాయకత్వం విద్యా మేధావులు పాల్గొంటారని ఈ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా విద్యార్థులకు ప్రజలకు అదేవిధంగా విద్యా శ్రేయోభిలాషులకు కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యశ్వంత్, దామోదర్, అఖిల్, ఖలందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడే పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ

# రైతులు అకౌంట్ లోకి జమ

## మండల వ్యవసాయ అధికారి శుభకర్..



**కూడేరు మేజర్ న్యూస్:-** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా పీఎం కిసాన్ 21 వ విడత, అలాగే రాష్ట్ర ప్రభుత్వం,అన్నదాత సుఖీభవ రెండవ విడత నిధులు రైతుల ఖాతాలో బుధవారం జమ చేయడం జరుగుతుందని, ఇందులో కూడేరు మండలం సంబంధించిలబ్ధిదారులవివరాలుతెలియజేశారు, పీఎం కిసాన్ కు సంబంధించి 8,537 రైతు కుటుంబాలకి 1.71 కోట్లు, రూపాయలు రావడం జరిగిందని.అన్నదాత సుఖీభవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడుదల చేసిన 9,454 రైతు కుటుంబాలకి 4.73 కోట్లు రూపాయలు రైతులు తమ ఖాతాల్లోకి జమ చేస్తున్నట్లు అయినవిలేకరులకు తెలిపారు. కూడేరు మండల వ్యాప్తంగా మొత్తంగా 9,454 రైతు కుటుంబాలకు గాను 6.44 కోట్ల రూపాయలు నగదు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు జమ చేయబడుతుందని పాత్రికేయులకు, రైతు సోదరులకుతెలియజేయడమైనది.

# పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, సమావేశం మందిరాన్ని నిర్మించిన దాతలు



**బుక్కపట్నం మేజర్ న్యూస్:** బుక్కపట్నం మండలం పరిధిలోని అగ్రహారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రెండు సంవత్సరాలుగా అల్పాహారాన్ని అందిస్తూ అదేవిధంగా సమావేశ మందిరాన్ని నిర్మించి ఇచ్చిన దాతలైన సుష్మ తంగెల్లో మరియు శ్రీనివాస్ తంగేళ్ల వారి చేత సమావేశం మందిరాన్ని ప్రారంభించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు దృష్టిలో ఉంచుకొని అల్పాహారాన్ని మరియు సమావేశ మందిరాన్ని సొంత నిధులతో సమకూర్చడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి శేఖర్ మరియు గ్రామ సర్పంచ్ సంగం నాగేంద్రమ్మ మరియు ఉపాధ్యాయ బృందం గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## బాల్యవివాహాలను అరికట్టండి

# ప్రతి ఒక్కరూ సహకరించండి..

## ఐ సి డి ఎస్ సూపర్వైజర్ సురేఖ

**కూడేరు మేజర్ న్యూస్:-** స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశ కార్యాలయము నందు కూడేరు మండల అంగన్వాడి సూపర్వైజర్ సురేఖ గ్రామపంచాయతీ సర్పంచులు,ప్రజాప్రతినిధుల అధికారులుతో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు, గ్రామాలలో బాల్య వివాహాలను అరికట్టాలని అతి చిన్న వయసులోనే వివాహాలు చేస్తే చట్టపరంగా అలాంటి వారిపై చర్యలుతీసుకోవాల్సి ఉంటుందని. ఒకవేళ వివాహాలు చేయదలచుకున్న తల్లిదండ్రులు అమ్మాయికి 18 సంవత్సరములు నిండా ఉండాలని, అబ్బాయికి అయితే 21 సంవత్సరం నిండా ఉండాలని అలాంటివారికి వివాహాలు తల్లిదండ్రులు చేయాలని అమ్మాయిలు తల్లిదండ్రులకు అబ్బాయిలు తల్లిదండ్రులకు గ్రామాలలో ఉన్న సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తెలియజేయాలని ఆమె వారిని కోరారు. అతి చిన్న వయసులోనే వివాహాలు చేస్తే ఐసిడిఎస్ అధికారులకు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ జేఈ నాగ దివ్య, ఏపీవో పోలేరయ్య, మండల ఇంజనీర్ రమణయ్య, ఆయా గ్రామ పంచాయితీ సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు వద్దు బాలికలకు చదువే ముద్దు..

# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు, సచివాలయ సిబ్బందికి, గ్రామ సర్పంచులకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ దత్తత అవగాహన మహెూత్సవాలు మరియు బాల్య వివాహాల నివారణ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. లైంగిక వేధింపులు,గుడ్ టచ్, బాడ్ టచ్ సంబంధించి మరియు వివిధ శాఖలకు సంబంధించిన హెల్ప్ లైన్ నెంబర్లు కలిగి ఉన్న పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ప్రభుత్వం పేర్కొన్న వివాహ వయస్సు రాకనే పెళ్లి చేస్తే, అది చట్ట విరుద్ధమని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. బాలల రక్షణ, బాలల హక్కులు మరియు భవిష్యత్తు తరాల భద్రత సమాజ అభివృద్ధికి దోహద పడతాయని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో వార్డులో చైల్డ్ మ్యారేజ్ మానిటరింగ్ కమిటీల ఏర్పాటు, పెళ్లి సమాచారాన్ని అప్పుడప్పుడు పరిశీలించే పద్ధతులు పాఠశాలలు, అంగన్వాడీలు, ఆరోగ్య సిబ్బంది రిపోర్ట్ చేయాలన్నారు. పెళ్లి వయస్సు రోజులు పరిశీలించే వ్యవస్థను బలోపేతం చేయాలి. ఇవన్నీ కలిపి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించడం లక్ష్యం కావలెను. ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుంటే వెంటనే 1098, పోలీస్ లేదా స్థానిక అధికారులకు సమాచారం తెలుపవలెను. అనుచిత స్పర్శ, వేధింపులు అసభ్య ప్రవర్తన చేసే వ్యక్తుల గురించి తెలిపేలా పిల్లలలో తల్లిదండ్రులు ధైర్యాన్ని నింపాలన్నారు. ప్రతి బాల బాలికలకు ఆరోగ్యం పోషణ టీకాలు, శిశు సంరక్షణ, చదువు, ఆటలు, సృజనాత్మకత, మంచి వాతావరణం జీవన హక్కు, అభివృద్ధి హక్కు ప్రధాన హక్కులు కలిగి ఉన్నారు. అలాగే బాల్య వివాహము, బాల శ్రమ, ట్రాఫికింగ్, వేధింపుల నుంచి హింస నుంచి రక్షణ హక్కులు ఉన్నాయి. పిల్లలు చదువు,




భవిష్యత్తు, అభిప్రాయము, తదితర హక్కులు గురించి పుస్తకాలలో మాత్రమే ఉండకుండా, పిల్లల జీవితాల్లో అమల్లో ఉండేలాగా మనమందరము కలిసికట్టుగా బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే తల్లిదండ్రులు జాగ్రత్తగా, ఉపాధ్యాయులు నిబద్ధతగా, సమాజం అప్రమత్తంగా ఉండాలి. మన పిల్లలే మన గ్రామం,రాష్ట్రం,దేశం యొక్క రేపటి నాయకులుగా తీర్చిదిద్దడం అందరి బాధ్యత అన్నారు. నియోజవర్గంలో బాల్యవివాహాలు, పిల్లలపై దాడులు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్ ,శింగనమల,సీఐ కౌలుట్లయ్య, స్త్రీ శిశు సంక్షేమ శాఖ,ఐసీడీస్, సీడబ్ల్యూసీ,సీడబ్ల్యూపీఓ,సీడీపీఓ చల్లా లలిత,రెవెన్యూ, పంచాయతి,విద్య శాఖ అధికారులు,మార్కెట్ యార్డ్ చైర్మన్ దండు శ్రీనివాసులు,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అది నారాయణ,సింగల్ విండో చైర్మన్ లక్ష్మీనారాయణ,ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కారుమూరు అరెస్ట్ అప్రజాస్వామికం

### వైఫల్యాలను ఎత్తి చూపితే అక్రమ కేసులా..

### నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శ

**అనంతపురం, మేజర్ న్యూస్, నవంబర్ 18:** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకటరెడ్డి అరెస్ట్ అప్రజాస్వామికమని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు కారుమూరు వెంకటరెడ్డి ఎత్తి చూపుతూ ప్రజలలోకి ప్రభుత్వ అక్రమాలు ,అవినీతిని తీసుకువెళ్తుండటంతో ఓర్వలేక కూటమి నేతలు అక్రమ కేసులు నమోదు చేశారని ఆయన విమర్శించారు. ప్రశ్నించే గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. కారుమూరు వెంకటరెడ్డికి పార్టీ అండగా ఉంటుందని, ఇప్పటికే వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి న్యాయ పరంగా అండగా నిలిచారన్నారు. ఈ అరెస్టు రాజకీయ ప్రతీకార చర్యగా ఆయన పేర్కొన్నారు.




## రైతుల సమావేశ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి

**గుడిబండ, రూరల్ న్యూస్:** మండల పరిధిలోని దేవరహట్టి గ్రామానికి చెందిన మండల క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ పొలం వద్ద నేడు రైతులకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులు విడుదల సందర్భంగా రైతుల సమావేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మండల కన్వీనర్ లక్ష్మీ నరసప్ప, మండల సింగల్విండో ప్రెసిడెంట్ మద్దనుకుంటప్ప, మండల కార్యదర్శి శ్రీనాథ్ మూర్తి, టిడిపి మండల్ క్లస్టర్ ఇంచార్జ్ చిత్ర శేఖర్ యాదవ్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ సమావేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అర్హులైన రైతులందరికీ ప్రధానమంత్రి కిసాన్ యోజన ద్వారా రెండు వేల రూపాయలు అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 5వేలు కలిపి మొత్తం 7వేల రూపాయలు రైతుల ఖాతాలో జమ అవుతాయన్నారు. తద్వారా నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు నాయకులకు సూచించారు.



## రైతులకు ఉలవలు పంపిణీ

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలం కొండకమర్ల సచివాలయం-2 నందు మంగళవారం అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆంజనేయులు నాయక్ రైతులకు ఉలవలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కంపెనీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ షఫీ అహ్మద్ ,మాజీ మండ ల పార్టీ అధ్యక్షుడు ఎన్. రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ బడిశం రామాంజనేయులు, తెలుగురైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహ్మద్ సింగల్ విండో డైరెక్టర్ జి. శంకరయ్య మాజీ ఉపసర్పంచ్ సాదిక్ వలి, మండల ఒడియ రాజుల సంగం సంఘం అధ్యక్షుడు ఇటుగుట్ట ఆంజనేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎస్. గంగాద్రి, ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, లక్ష్మన్న, చౌడప్ప,ఈశ్వరయ్య, డి. ఈశ్వరయ్య తదిత రులు పాల్గొన్నారు. సకాలంలో పంట సాగు చేయని రైతులు ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న ఉలవలను సాగు చేసుకోవాలని రైతులకు నాయకులు సూచించారు.

## సీనియర్ పాత్రికేయుడు మృతి

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్:** మండల కేంద్రానికి సీనియర్ పాత్రికేయుడు జాకోబ్ (70) మంగళవారం మృతి చెందారం. ఈయన చాలా కాలంగా పాత్రి కాయ వృత్తిలో పనిచేశారు. మండల ప్రజానీకానికి సుపరిచిత వ్యక్తిగా, మృదు స్వభావి అంటూ పలువురు కొనియాడారు. జాకోబ్ మృతి వార్తను తెలుస్తున్న పలువురు ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు వారి ఇంటికి చేరుకొని భౌతిక కాయం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## 80శాతం సబ్సిడీతో రైతులకు ఉలువలు పంపిణీ

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండలంలోని రైతులకు 80శాతం సబ్సిడీ తో ప్రత్యామ్నాయ విత్తనాల ఉలవలు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్ తెలిపారు. రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల వద్దకు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ వెంటతీసుకుని రావాల్సి ఉంటుంది. ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

